




epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 153 | 26-08-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## తెలంగాణ మోడల్‌లో కులగణన

### జనగణనలో కులగణన విధానం సరిగా లేదు

### ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు

### ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

వార్త 2లో

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

### న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ

### అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు.





2



### భవిష్యత్ తరానికి

## బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

### గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం

### కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు.

### పల్లె పల్లెకు ప్రజాపాలన..

## పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

### గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ




2

బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట, పెరిక పల్లి, గొల్లగూడెం, ఆకునూరు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమంతో పాటు, రాష్ట్రంలో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.



2

### ఫీజులే చెల్లించరు..

## విదేశీ విద్య ఎలా వస్తుంది

### లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా

### ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

### విద్యార్థుల జీవితాలతో

## ఆటలొద్దు

### ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు

### బిజెపి సభలో ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు

### స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



2




2

### నగరంలో నకిలీ

## వైద్యుల దందా

హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



### వనమహోత్సవ లక్ష్యాన్ని

## చేరుకోవాలి

### నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి

### ప్రతి ఒక్కరికి పని కల్పంచి ఆదుకోవాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

వార్త 2లో

## రెండు వారాల్లోగా లొంగిపొండి: తరుణ్ తేజ్‌పాల్‌కి సుప్రీంకోర్టు ఆదేశాలు

### 2013 నాటి అత్యాచారం కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కి 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన బాంబే హైకోర్టు

### శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని తరుణ్ పిటిషన్

### లొంగిపోతేనే విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు

తహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కి సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచారం కేసులో తనకు విధించిన 10 ఏళ్ల జైలు శిక్షపై అప్పీల్ విచారించే వరకు లొంగిపోవడం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ఏకసభ్య ధర్మాసనం తేజ్‌పాల్‌ను రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. తేజ్‌పాల్ లొంగిపోయినట్లు ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేస్తేనే ఆయన అప్పీల్‌పై విచారణను సెప్టెంబర్ 22న చేపడతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

### న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ

### అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎప్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

### జనగణనలో కులగణన విధానం సరిగా లేదు

### ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు

### ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

### గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం

### కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?

**న్యూఢిల్లీ,**

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ ఆఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్‌సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ది పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

### గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**



బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట, పెరిక పల్లి, గొల్లగూడెం, ఆకునూరు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమంతో పాటు, రాష్ట్రంలో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాలను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతంగా పనిచేస్తుందన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అర్హులైన లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు పూర్తవడం, రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, తాగునీరు, వాటర్ ఎ÷-లాంట్, పంచాయతీ భవనం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. గొల్లగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.





కార్యక్రమంలో సర్పంచులు స్వరూప, బాబిత, మౌనిక, స్వతంత్ర, చంద్రయ్య, మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో నకిలీ వైద్యుల దందా

### 11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

### ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

### సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు

### బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు

### స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం

**హైదరాబాద్,**

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు. 'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.



# ఫీజులే చెల్లించరు.. విదేశీ విద్య ఎలా వస్తుంది

### లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా

### ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు

**హైదరాబాద్,**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

### నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి

### ప్రతి ఒక్కరికి పని కల్పంచి ఆదుకోవాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,**

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా÷-గ్గ÷ట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ÷ూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు.




# సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల సమరభేరి

## 27న నస్పూర్ లో భారీ ఆందోళన

### టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టిజిఈజేఏసి ఆధ్వర్యంలో ఆగస్టు 27న జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయల భవన సముదాయం (ఐడిఓసి) వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు ఉద్యోగులు భారీగా తరలిరానున్నారు. సుమారు 3,000 మంది ఉద్యోగులు పాల్గొనేలా సంఘాల నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వైద్య, పోలీస్ శాఖల కార్యాలయాలను సందర్శించి, ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి లు మాట్లాడుతూ, ఈ మహాధర్నాలో ప్రతి ఉద్యోగి పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి అమలు, 6 డిఏ ల చెల్లింపు, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు, సిహెచ్ఎస్ ను సంపూర్ణంగా అమలు చేయడం,





మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 17 శాతం హెచ్ఆర్ఏ అమలు, పెండింగ్ ఆర్థిక ప్రయోజనాల విడుదల తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశాల్లో టిజిఈజేఏసి జిల్లా కో-చైర్మన్ పొన్న మల్లయ్య, డిప్యూటీ చైర్మన్ బొడ్డు శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ నాగుల గోపాల్, ఫైనాన్షియల్ కార్యదర్శి సతీష్ కుమార్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాత్ అలీని పరామర్శించిన జర్నలిస్ట్ నాయకులు



**అక్షర కలం, అందోలు:**

టీయుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు జర్నలిస్ట్ లు మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఆయన స్వగృహంలో విజన్ ఆంధ్ర ఎడిటర్ నరేందర్, సంగారెడ్డి డెస్క్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు ఆందోల్ ప్రెస్ క్లబ్, జోగిపేట, మునిపల్లి యాదగిరి తోపాటు పలువురు జర్నలిస్ట్ లు పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు.

## అందోలు-జోగిపేట మున్సిపల్ లో ఘనంగా వనమహోత్సవం



**అక్షర కలం, అందోలు:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని అందోలు-జోగిపేట మున్సిపల్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఎ. సత్యనారాయణ (చిట్టిబాబు) పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం అందోలు-జోగిపేట మున్సిపల్ అందోల్ జోగిపేట మున్సిపల్ స్వాగత కమాన్ వద్ద 50o50=100 ఫీట్స్ ప్రక్కన అందమైన చెట్లను నాటడం నాటారు. ఈ అందమైన చెట్లను నాటడం వల్ల వచ్చే ప్రజలకు, పర్యాటకులకు ఆందోల్ - జోగిపేట మున్సిపల్ అందంగా కనిపియాలనేదే మా మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు కోరుకునేది కాబట్టి ఈ అందమైన మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తిరుపతి, టీపీవో, తోటి కౌన్సిలర్లు అలాగే మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్కెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి పర్సనల్ పిఏ హనుమాఃడ్లు, నాయకులు పాల్గొన్నారు.

## కర్మాగారాల్లో కార్మికుల భద్రతకే ప్రాధాన్యత

**-- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

రసాయన, ఔషధ పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా యాజమాన్యాలు కఠిన భద్రతా ప్రమాణాలు పాటించాలనిజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పలు సూచన లు చేశారు. ప్రమాదకర కర్మాగారాలన్నీ థర్డ్ పార్టీ సేఫ్టీ కన్సల్టెంట్ ద్వారా భద్రతా ధృవీకరణ పొందాలని స్పష్టం చేశారు. ? తనిఖీల్లో గుర్తించిన భద్రతా లోపాలను సరిదిద్ది, 10 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించారు. ఫ్యాక్టరీల్లో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన ప్యానెల్స్, సేఫ్టీ వాల్వులు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలన్నారు. జిల్లాలోని రసాయన పరిశ్రమల నుండి వారం రోజుల్లోగా నమూనాలు సేకరించి పీసీబీ అధికారులు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులు, స్థానిక ప్రజల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి మరియు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ లో ఘనంగా ఈదమ్మ, పోచమ్మ బోనాలు

**అమ్మవార్లకు భక్తుల ప్రత్యేక పూజలు - పోటెత్తిన భక్తజనం**



**అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :-**

నాగర్ కర్నూల్ పట్టణంలో ఈదమ్మ ,పోచమ్మ అమ్మవార్లకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. జానపద కళాకారుల ఆటపాటలు ఎంతగానో అలరించాయి. మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు శాలువా మెమొంటుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే పర్యటనతో ఆలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. భక్తులతో కలిసి పూజల్లో పాల్గొంటూ, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.. నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం రాజా రెడ్డికి నివాళులర్పించిన సరితమ్మ

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**



గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ు+ూ+ఐజఖీూ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య గద్వాల్ నియోజకవర్గంలోని అనంతపురం గ్రామానికి చెందిన రాజా రెడ్డి భౌతికకాయాన్ని గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ు+ూ+ఐజఖీూ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజా రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న సరిత తిరుపతయ్య, పాడె మోసి, మట్టి ఇచ్చి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజా రెడ్డి మృతి అనంతపురం గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని రాజా రెడ్డికి నివాళులర్పించారు.

## తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి.....

**మెదక్, ఆగస్టు 25(అక్షరకలం)**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్‌లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణకోటికి జీవనాధారం మొక్కలు:



**మందమర్రి, ఆగస్టు 25 అక్షర కలం:**

సమస్త ప్రాణకోటికి మొక్కలు జీవనాధారమని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు లు తెలిపారు. మంగళవారం మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ పెంచాల మధు లు మాట్లాడుతూ, మొక్కలను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. మొక్కల ద్వారా ఆక్సిజన్, వర్షాలు, చల్లదనం, నీరు లభిస్తాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని పరీక్షించి, విద్యార్థులతో మాట్లాడి, భోజన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంకటి హరీష్, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 10 లోగా తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వే నమోదు చేసుకోవాలి

**మందమర్రి, ఆగస్టు 25 అక్షర కలం:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న సన్న రకం వరి వంగడాలను సాగు చేస్తున్న రైతులు తమ విత్తన కొనుగోలు వివరాలను సంబంధిత విత్తన డీలర్ల ద్వారా ఆన్ లైన్ లో సెప్టెంబర్ 10లోగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి మంగళవారం ప్రకటనలో సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వాలంటీర్‌ను ఎంపిక చేసి, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల సంబంధిత వాలంటీర్లకు వారికి కేటాయించిన రెవెన్యూ గ్రామంలోని ప్రతి సర్వే నెంబర్ వారీగా పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేస్తారని తెలిపారు. రైతులు డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించే వాలంటీర్లకు పూర్తిగా సహకరించి, తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. విత్తన కొనుగోలు వివరాలతో పాటు డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదైన పంట వివరాలను సంబంధిత మార్కెటింగ్ అధికారులకు అందించడం జరుగుతుందని, తద్వారా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన సన్న రకం వరి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులందరూ సెప్టెంబర్ 10 లోగా విత్తన కొనుగోలు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయించుకోవడంతో పాటు, డిజిటల్ క్రాప్ సర్వేలో తమ పంట వివరాలను సర్వే నెంబర్ల వారీగా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.



## ఐటిఐ, ఏటిసి లో మిగిలిన సీట్లకు వాక్ ఇన్ అడ్మిషన్స్

**మందమర్రి, ఆగస్టు 25 అక్షర కలం:**

పట్టణ ప్రభుత్వ ఐటిఐ ఏటీసీ కళాశాలలో మొదటి దఫాలో మిగిలిన సీట్ల భర్తీకి వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2026 సెషన్ కొరకు ఎన్సివిటి ప్యాట్రన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ఐటిఐ, ఏటీసీ ట్రేడ్లలో శిక్షణ పొందడానికి ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తులు కోరడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫ్ట్రజూం://ఊఁ.వశ్రీఖఅస్త్రుఖు.అఅ వెబ్ సైట్ లో తమ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1గంట లోపు హాజరైన అభ్యర్థులకు మాత్రమే మెరిట్ ప్రాతిపదిక సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 5 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించబడుతుందని, పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి లో సీట్లు పొందాలనుకునే దరఖాస్తుదారులు నిర్ణీత సమయంలో ఐటిఐ రిజిస్ట్రేషన్ ఫారం తోపాటు ఎస్ఎస్సి లాంగ్ మెమో, 1 నుండి 10 వరకు బోనోఫైడ్ సర్టిఫికెట్, టిసి, కుల ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాల ఒరిజినల్ కాపీల తో కళాశాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్స్ 2026 కొరకు ఆసక్తిగల అభ్యర్థులు ఇంతకు ముందు అప్లై చేసుకొని అభ్యర్థులు కొత్తగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ఇప్పటికీ నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.






అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ధరాఘాతంపై సమీక్షించని పాలకులు

**పాలక పార్టీలకు రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ఓట్లకోసం పథకాలను తీసుకుని వెళ్లడం, మధ్యతరగతి ప్రజలపై భారం మోపం తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదు. రాజకీయ పార్టీలు కూడా ఉచిత హామీలపై పాలక పార్టీలను నిలదీయడం తప్ప, ధరలఅపై ధర్నాలు చేసిన సందర్భాలు కనిపించడం లేదు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెవలడమెలా అన్న ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నారు. ఇందుకు అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ తీరు కూడా అదే విధంగా ఉంది. తాము చేసిందే పాలన అన్న విధంగా ప్రచారం చేసుకుంటు న్నాయి. నిత్యావసర ధరలు మొదలు, సిమెంట్, విమానయాన ధరుల అందనంత ఎత్తుకు పోతున్నాయి. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు నకరయాతన పడుతున్నారు. ఒకటని లేకుండా క్రమంగా ధరలు పెంచే స్తున్నారు. చక్కెర, బెల్లం, పూలు, పండ్లు.. ఇలా ప్రతి వస్తువు ధర అమాంతం పెరిగిపోతోంది. ఎల్‌నినో బూచి చూపి ఫైన్ రైస్ రకం బియ్యం అమాంతంగా పెంచేశారు. కిలో 80 రూపాయాలకు బియ్యం ధరలు ఎగబాకాయి. బహిరంగ మార్కెట్లో సన్నరకాల ధాన్యం లభ్యత తగ్గడం..కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో ఒత్తిడి.. ధరల పెరుగుదలకు కారణాలని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు పౌరసరఫరాల సంస్థ అవసరాలకు మించి సేకరించిన ధాన్యం సుమారు 20 లక్షల టన్నుల వరకు ఉండగా..అందులో అధిక మొత్తంలో సన్నాలే ఉన్నాయి. ఈ వడ్లను వేలంలో అమ్మే పక్రియకు స్పందన రాకపోవడంతో సరకంతా మిల్లర్లు, గోదాముల దగ్గరే ఉండటం కూడా మరో కారణమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.**

చింతపండు రెండువందలకు పైనే పెరిగింది, చక్కర ధరలు కూడా మెల్లగా పెంచుతూ.. అనూహ్యంగా పెరిగాయి. అందరూ ప్రీ డయాబిటిక్ కనుక వీటి ధరలు పెరిగినా ఫర్వాలేదని బీహార్‌కు చెందిన ఓ మంత్రి ఎకసక్కెంగా మాట్లాడారు. నిజానికి పాలకులు చేస్తున్న దుబారా ఖర్చులకు మాత్రం కళ్లెం పడడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేంటి వంటకు,పూజలకు ,పెళ్ళిళ్ళ వరకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉల్లిగడ్డ నెలరోజుల్లోనే



దాదాపు రెట్టింపైంది. జులై నాలుగో వారంలో కిలో రూ.22-26 ఉంటే.. ఇప్పుడు రూ.45-52కి చేరింది. జూన్ మొదటి వారంతో పోలిస్తే వెల్లుల్లి కిలో ధర రూ.120-130 నుంచి రూ.250 అంటే దాదాపు వంద శాతం వరకు పెరిగింది. ఎండుమిర్చి రూ.240 నుంచి రూ.300కి చేరింది. వంటనూనెల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. లీటర్ నూనె ప్యాకెట్ 175కు చేరింది. బెల్లం కేజీకి రూ.55 నుంచి రూ.70-75కి పెరిగింది. పండగలు, శుభకార్యాల్లో పిండివంటలు తప్పనిసరైన నేపథ్యంలో ఇది మరో భారమైంది. ఇక పెళ్లిళ్లు.. బోనాలు, శ్రావణమాస పూజల నేపథ్యంలో పూలకు గిరాకీ ఏర్పడగా..వ్యాపారులు దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. బోనాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోసారి జరుగుతుండటంతో ఆ సమయాల్లో ప్రాంతాల వారీగా పెంచేస్తు న్నారు. బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం పుస్తెలు చేయించే పరిస్తితి కూడా లేకుండా పోతోంది. బంగారనం ధరల మాఫియా ప్రపంచాన్ని శాసిస్తోంది. బంగారం షాపుల వారు కల్తీల, తరుగు, జిఎస్టీ పేరుతో దోచేస్తున్నారు. పెళ్లి బడ్జెట్‌లో బంగారం పెద్ద భాగం. పెరిగిన ధరలతో మంగళసూత్రం సహా ఆభరణాల కొనుగోలు ఖర్చు తలచుకుంటేనే భయమేస్తోందని పెళ్లిళ్లు చేసే కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ఇక నిత్యం వాడుకునే ఉల్లిగడ్డ ధరలు కూడా అనూహ్యంగా పెరిగాయి. కిలో 45కు తక్కువగా అమ్మడం లేదు. ఇదే కోవలో ఎండుమిర్చి, వెల్లుల్లి ధరలు కూడా భయపెడుతున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే ధరల జాబితా చాంతాండంత తయార వుతోంది. ఇక ఇల్లు కట్టుకునాలనుకునే వారికి సిమెంటు,స్టీలు, ఇటుక, ఇసుక ధరలు చిర్రెత్తిస్తున్నాయి. ఇకపోతే మందుల ధరలు, ఆస్పత్రుల ఖర్చులు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే నిత్యావసర ధరల పెరుగుదల కారణంగా సామాన్యుడి నెలవారీ ఇంటి ఖర్చు అమాంతంగా పెరగడంతో తలపట్టుకునే పరిస్థితి వచ్చింది. అయితే ఉత్పత్తి తగ్గడం, సరఫరా ప్రభావం వంటికారణాలతో వ్యాపారులు రోజుకో లెక్క చెబుతున్నారు. ఇలా ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు సమీక్షించడం లేదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులను నిలదీయడం లేదు. జనాభాకు తగ్గట్లుగా పంటుల పండుతున్నాయా లేదా అన్నది చూడడం లేదు. దేశంలో ఏయే పంటలు ఎంత పండుతున్నాయి..ఎంతెంత నిల్వలు ఉంటున్నాయో లెక్కలు వేయడం లేదు. ఏ సరుకు ఎక్కడి నుంచి ఎక్కడికి పోతేందో గమనించడం లేదు. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయడం లేదు. ఇక విమాన ప్రయాణాన్ని సామాన్యులకు చేరువ చేస్తామిన గొప్పులు చెబుతున్న మోడీ సర్కార్ విమాన ధరలను గమనించడం లేదు. విమాన సంస్థలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారంతా పాలకులుగా ప్రజలకు ఏం సందేశం ఇస్తారో చెప్పాలి. నిరసనలు చేసేవారు ధరల పెరుగుదలపై నిలదీయాలే తప్ప రాజకీయ ప్రయోజానాల కోసం కాదు. విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. పార్లమెంట్ సమావేశాలను కేవలం ఆందోళనతో భ్రష్టు పట్టించింది. ఇది కూడా ప్రజలపై భారం మోపే చర్య తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా ప్రజలు గమనించాలి. ప్రజాప్రతినిదులు వచ్చినప్పుడు ప్రలే నిలదీయాలి. అప్పుడైనా చలనం వస్తుందేమో చూడాలి.

## స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఊరి పేరు తప్పుగా ముద్రణ ఉంటే సరి చేస్తాం...

**- కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస చారి....**

కొల్చారం, ఆగస్టు 25 ( అక్షర కలం )



ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో గ్రామం పేరు తప్పుగా ముద్రితమైంది. కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి సంబంధించిన రేషన్ కార్డుల్లో వరిగుంతం పేరుకు బదులుగా కొల్చారం గ్రామం పేరుముద్రితమైంది.వరిగుంతం గ్రామంలోని 13వ రేషన్ షాప్ డీలర్ పరిధిలో మొత్తం 480 రేషన్ కార్డులు ఉన్నాయి. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో జీపీఓ సమక్షంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అయితే కార్డులను పరిశీలించగా వరిగుంతం గ్రామానికి చెందిన కార్డుల్లో గ్రామం పేరు కొల్చారం అని ముద్రించి ఉండటం వెలుగులోకి వచ్చింది. దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో ఏమైనా తప్పు ఉంటే సరి చేస్తామని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు.

## కిష్టాపూర్ లో మంజూరైన 528 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ....

కొల్చారం, ఆగస్టు 25(అక్షర కలం)

మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి మంజూరైన 528 స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. కిష్టాపూర్ గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంతో సంతోషంగా వాటిని స్వీకరించడం జరిగింది. గత 15 ఏళ్ల నుంచి ఒక కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వాలు ఇవ్వలేదని వాళ్ళు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమం



కోసం ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కృషి ఫలితంగా ప్రతి సంక్షేమ కార్యక్రమం నేరుగా ప్రజా ప్రజల వద్దకు తీసుకెళ్లి వారి కళ్ళలో ఆనందం చూడడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రజలను విస్మరించి కాలయాపన చేసిందని. అలాంటి అపోహలను పటా పంచలు చేస్తూ ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే దిశగా ప్రతి పేదవారికి పర్మినెంట్ స్మార్ట్ రేషన్ కార్డును అందిస్తూ అట్టి స్మార్ట్ రేషన్ కార్డు పై ఆరు కేజీల సన్నబియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం భారత దేశంలోనే మన తెలంగాణ ప్రభుత్వమే ఈ ప్రజా ప్రభుత్వం అని మల్లేశం గౌడ్ తెలిపారు.ఇట్టి స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ సప్న ఉషయ్య, పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం గౌడ్, జిపిఓ నస్రిన్, ఆర్ ఐ గ్రామ వార్డు సభ్యుల చేతుల మీద లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొల్చారం మండల ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి, జిల్లా సీనియర్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగిందని మల్లేశం గౌడ్ తెలిపారు.

## మెదక్ జిల్లా హెరిటేజ్ టూరిజం యొక్క కీర్తిని నలుదిక్కులా చాటే విధంగా లోగో బ్రాండింగ్ ఏర్పాటు....

**- మొదటి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో 10 ఎజెండా అంశాలపై చర్చ.....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

మెదక్, ఆగస్టు 25(అక్షర కలం)

మెదక్ జిల్లా టూరిజం అభివృద్ధిపై మంగళవారం కలెక్టరేట్లో మొదటి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడారు 07 కోట్ల రూపాయలతో ఏడుపాయల ఆవరణలో 12 కాటేజీల నిర్మాణం చేపట్టుటకు సంబంధించి టూరిజం శాఖ ద్వారా స్థల సేకరణ పూర్తి చేసి నిర్మాణ బాధ్యతలను టూరిజం, జిల్లా పంచాయతీ శాఖకు అప్పగించేలా కార్యచరణతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. మెదక్ పోర్టు అభివృద్ధిలో భాగంగా ప్రధాన రక్షణ, సెక్యూరిటీ గాడ్స్ నియామకం,టూరిస్ట్ గైడ్ ఏర్పాటు హౌస్ కీపింగ్, యాత్రికుల టికెట్, పార్కింగ్ అంశాలపై చర్చించామన్నారు.ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటన్నిటిని ఆధీనంలోకి తీసుకుని పరిరక్షించి రక్షణ కంచే నిర్మించి పోర్ట్ ఏరియాలో పార్కింగ్ కనుకూలంగా తీర్చిదిద్దాలన్నారు. వీటన్నిటిని మెదక్ మున్సిపల్ కమిషనర్ బాధ్యతగా తీసుకోవాలని కమిటీ నిర్ణయించిందని చెప్పారు. జిల్లాలో ఉన్న మెదక్ పోర్టు, ఏడుపాయల వన దుర్గ భవాని దేవాలయం, పోచారం, వేల్పుగొండ, నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఈ ఏరియాలలో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసి సందర్శకులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవడం, కొన్ని ప్రాంతాలలో మొబైల్ ఫుడ్ వాహనాలు ఏర్పాటు చేసే కార్యచరణతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.యాత్రికులు వీక్షణకు సంబంధించి రాష్ట్రస్థాయిలో హెరిటేజ్ డిపార్ట్మెంట్ సూచనలను పరిగణలోకి తీసుకుని మెదక్ పోర్టు వీక్షణకు యాత్రికులకు పెద్దలకు 20 రూపాయలు, పిల్లలకు 05 రూపాయలు టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు.

స్వదేశీ దర్శన్ లో భాగంగా మెదక్ పోర్టు పోచారం ఈ రెండు కూడా ఇటీవల కేంద్ర బృందం సందర్శించడం జరిగిందని, త్వరలోనే కేంద్రం ద్వారా అనుమతి లభిస్తే 100 కోట్లు మంజూరు అవుతాయని ఈ నిధులతోటి మెదక్ టూరిజం విశేషంగా అభివృద్ధి చెంది యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించి మెదక్ టూరిజం అభివృద్ధి దేశవ్యాప్తంగా ప్రత్యేక



గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఏడుపాయల టెంపుల్ ఆవరణలో అసైన్డ్ ల్యాండ్లను గుర్తించి వాటిలలో ఫుడ్ కోర్టు, పార్కింగ్ ఏరియాలో ఏర్పాటు దిశగా కార్యచరణ రూపొందించాలన్నారు.మెదక్ పోర్టు వీక్షించడానికి పైకి వెళ్లడానికి యాత్రికుల సౌకర్యాంతంగా ఉండటానికి బ్యాటరీ వాహనం ఏర్పాటు చేయడానికి కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం వచ్చిన 57 లక్షలు నిధులతో హెరిటేజ్ డిపార్ట్మెంట్ వారు పనులు టేకప్ చేయడానికి సీసీటీవీ కెమెరాల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని, అలాగే మిగతా మరమ్మత్తులకు వసతులకు 21 లక్షలు కేటాయిస్తూ టెండర్ కాల్ ఫర్ చేయడం జరిగిందన్నారు. టూరిస్ట్ గైడ్లకు సంబంధించి జిల్లా నుండి 5 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వారు ప్రస్తుతం శిక్షణలో ఉన్నారని శిక్షణ అనంతరం నిబంధనల మేరకు నియమించడం జరుగుతుందన్నారు. సెక్యూరిటీ గార్డుల నియామక విషయంలో ఏజెన్సీల ద్వారా తీసుకోవడానికి మెదక్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. చారిత్రాత్మక ప్రదేశాలలో గైడ్లను నియమించి మెదక్ టూరిజం అభివృద్ధిని యాత్రికులకు పూర్తి సమాచారంతో చారిత్రాత్మక వైభవాన్ని కళ్ళకు కట్టినట్లు అందించే విధంగా చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించామన్నారు.హోం స్టే సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల ను గుర్తించి శిక్షణ ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

మెదక్ జిల్లా టూరిజం అభివృద్ధి నలుదిక్కుల చాటే విధంగా చారిత్రాత్మక వైభవం సంతరించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక (టూరిజం) మరియు సంస్కృతి శాఖా మంత్రిగా జూపల్లి కృష్ణారావు గారి ఆదేశాలు, మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారి సహాయ సహకారాలు , టూరిజం సెక్రెటరీ వాణి ప్రసాద్ గారి సలహాలు సూచనలు స్వదేశీ దర్శన్ లో కేంద్రం ద్వారా నిధులు మంజూరుకు ఎంపీ గారి చొరవ వీరందరూ సహకారంతో టూరిజం అభివృద్ధి వడివడిగా ముందుకు పోతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,టూరిజం అధికారి రమేష్ , ఈడియం సందీప్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, ఈ సమావేశానికి హైదరాబాదు నుండి వక్చువల్గా రాష్ట్ర పర్యాటక శాఖ సహాయ సంచాలకులు ఓం ప్రకాష్, హెరిటేజ్ డిపార్ట్మెంట్ టెక్నికల్ డైరెక్టర్ డి మల్లు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిఇ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## " జాగ ఇచ్చేంతవరకు జర్నలిస్టుల పోరాటం ఆగదు

**- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నేతలు ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి..**

అక్షర కలం/ సింగరేణి:

జర్నలిస్టుల ఇండ్ల జాగా కోసం జైల్ భరో కైనా సిద్దంని, జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల పోరాటం మహత్తరమైందని టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఖదీర్, కే.శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ లు అన్నారు. పాదయాత్రను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పాదయాత్రం పార్టీలు, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కాదని, సమస్యను పాలకుల దృష్టికి తీసుకరావటం, ప్రజాపాలకులపై ఒత్తిడి తేవటానికేనన్నారు. ఎన్నో ఏండ్లుగా




ఇండ్ల స్థలాల సాధనకు కోసం పోరాటాలు చేస్తున్నాము. ఇక ఈ పోరాటం ఇండ్ల స్థలాలు సాధించేవరకు విశ్రమించదన్నారు. పాదయాత్ర ఉత్సహభరితంగా సాగింది. ఇల్లందు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సంఘీబావం ప్రకటించి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, షేక్ జానీ పాషా, టీబీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుకొండ రవికిరణ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు టిఎస్ చక్రవర్తి, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ నలుబోలు మధుశ్రీ, మారెడ్డి నాగేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు , ఎన్.డి కర్ణ, దగ్గుపాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, కారేపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తేళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, పగడాల నాగేశ్వపావు, టీడబ్ల్యూజేఎఫ్ మండల నాయకులు బోడ అశోక్, భాగం నాగేశ్వరరావు, గుడెల్లి శ్రీనివాసరావు, తోగల సతీష్, దమ్మాలపాటి కృష్ణ, నాయకులు గణేష్, శరత్,యూసుఫ్, అర్షత్, రవికుమార్, ఇంటి ప్రసాద్, తిరుపతిరావు,పవన్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## నీట్-పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, నీట్-పీజీ ప్రవేశ పరీక్షల నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, పర్యాటక రంగ సమగ్ర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులలో విస్తృత చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పంటల వైవిధ్యీకరణలో భాగంగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు.ఈ నెల 30వ తేదీన జరగనున్న నీట్-పీజీ ప్రవేశ పరీక్షల నిర్వహణ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మరో 30 కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, రవాణా సౌకర్యాలు, పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు తెలంగాణ టూరిజం 2047 ప్రణాళికలో భాగంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు సీఎస్ తెలిపారు. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారి అనుసంధానం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలతో పాటు ఆధ్యాత్మిక, పర్యావరణ, చేతివృత్తుల పర్యాటకాన్ని ప్రోత్సహించి దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యువజన సర్వీసులు మరియు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ మహేశ్ భగవత్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# తొలి టెస్టులో లంక చిత్తు..

### 165 రన్స్ తేడాతో భారత్ ఘనవిజయం
### 10 వికెట్లతో చెలరేగిన మానవ్ సుతార్
### సిరీస్ లో 1-0 ఆధిక్యంలో టీమ్ ఇండియా

గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. దేశానికి ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ (ఔజ) ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది. రెండో ఇన్నింగ్స్‌లో 24 ఏళ్ల మానవ్ సుతార్ అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో లంక వెన్నువిరిచాడు. కేవలం 55 రన్స్ మాత్రమే ఇచ్చి ఏకంగా 6 వికెట్లు పడగొట్టి తన తొలి 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో తీసిన 4 వికెట్లతో కలిపి మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 2/16 తో అద్భుత సహకారం అందించగా, పేసర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో వికెట్ దక్కించుకున్నారు. దినేష్ చండిమాల్ కంకషన్ కారణంగా వైదొలగడం, అతడి స్థానంలో వచ్చిన పసిందు సూరియబండార గోల్డెన్ డకౌట్ అవ్వడం లంకను కోలుకోలేని దెబ్బతీసింది. కెప్టెన్ ధనంజయ డి సిల్వా, సోనాల్ దినుష కాసేపు పోరాడినా భారత స్పిన్ దాడిని తట్టుకోలేకపోయారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియా, సాయి సుదర్శన్ స్థానంలో నంబర్ 3 లో వచ్చిన దేవదత్ పడిక్కల్ క్లాసిక్ సెంచరీ (167) తో తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్ (82), ధ్రువ్ జురెల్ (51) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో సోనాల్ దినుష సెంచరీ, నిరోషన్ డిక్వెల్లా (80) పోరాటంతో 284 రన్స్ చేయగా, ఇండియాకు 178 పరుగుల భారీ లీడ్ లభించింది.రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా 193 పరుగులకు ఆలౌట్ అయింది. రిషభ్ పంత్ కేవలం 53 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, టెస్ట్ క్రికెట్ చరిత్రలో వేగంగా 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.

# నాల్గో రోజు ఆటలో తీవ్ర నాటకీయ పరిణామాలు

గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ నాల్గో రోజు ఆటలో తీవ్ర నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు ముప్పుతిప్పలు పెడుతున్న సమయంలో రవీంద్ర జడేజా వేసిన ఒక నోబాల్ టీమ్ ఇండియాను నిరాశపరిచింది. జడేజా వేసిన బంతి షార్ప్‌గా టర్న్ అవుతూ లంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా బ్యాట్ ఎడ్జ్ తీసుకుని ఫస్ట్ స్లిప్‌లో సులభమైన క్యాచ్‌గా వెళ్లింది. అయితే ప్లేయర్లు సంబరాలు చేసుకునే లోపే అంపైర్ నోబాల్ సిగ్నల్ ఇచ్చాడు. జడేజా క్రీజు దాటి అడుగు వేయడంతో దక్కాల్సిన కీలక వికెట్ చేజారింది. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముఖంలో తీవ్ర అసహనం స్పష్టంగా కనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగుల ఆధిక్యం సాధించిన ఇండియా, నాల్గో రోజు ఉదయం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఓవర్‌లోనే యశస్వి జైస్వాల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్ (35), దేవదత్ పడిక్కల్ (44) రెండో వికెట్‌కు 65 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన డాషింగ్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 69 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 66 రన్స్ బాదాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెట్‌లో 100 సిక్సర్లు కొట్టిన తొలి భారతీయ బ్యాటర్‌గా పంత్ అరుదైన చరిత్ర సృష్టించాడు. జడేజాతో కలిసి 54 పరుగులు జోడించిన పంత్ అవుటైన తర్వాత మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఇండియా 193 పరుగులకే ఆలౌట్ అయింది.





# టీమిండియా మైండ్ గేమ్ అదుర్స్!

శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు ఆటలో టీమ్ ఇండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన మైండ్ గేమ్‌తో లంక వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లాను బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ చేస్తున్న డిక్వెల్లాను క్లోజ్ ఫీల్డింగ్ లో ఉన్న జైస్వాల్ మాటలతో రెచ్చగొట్టి పెద్ద షాట్ ఆడేలా టెంప్ట్ చేశాడు. జైస్వాల్ వేసిన ఈ మైండ్ ట్రాప్ లో పడిన డిక్వెల్లా ఆ మరుసటి బంతికే భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు.డిక్వెల్లా క్రీజులో ఉన్నప్పుడు జైస్వాల్ దగ్గరగా వచ్చి మాటల యుద్ధం స్టార్ట్ చేశాడు. “కమాన్ యార్, ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఎన్నో షాట్లు ఆడావు కదా, ఇప్పుడు ఏదైనా చూపించు. డీప్ స్క్వేర్ లెగ్ వైపు సిక్స్ కొట్టు” అని జైస్వాల్ రెచ్చగొట్టాడు. దీనికి డిక్వెల్లా రియాక్ట్ అవుతూ, “ఇప్పుడు అవసరం లేదు, నన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లు, అప్పుడు సిక్స్ కొట్టి చూపిస్తా” అని బదులిచ్చాడు. వెంటనే జైస్వాల్ స్పందిస్తూ “తప్పకుండా తీసుకెళ్తాం, నువ్వు ఒక్క సిక్సర్ కొట్టు, నిన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లే బాధ్యత నాది” అని ఊరించాడు. ఈ మాటలతో ఏకాగ్రత కోల్పోయిన డిక్వెల్లా భారీ షాట్ కొట్టాలనే తొందరపాటులో పడ్డాడు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా సంధించిన షార్ట్ పిచ్ బౌన్సర్లలో ఒకదానిని ఆడే క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి చిక్కింది. దాంతో లంక కీలక వికెట్ కోల్పోయింది. జైస్వాల్ తెలివిగా ఆడిన మైండ్ గేమ్ ఇండియాకు ఒక క్రూషియల్ బ్రేక్ త్రూ అందించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. భారత్ కు ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA




# నా నిజమైన హీరో మా అన్నయే

### చిరు బర్త్‌డే సందర్భంగా పవన్ కళ్యాణ్ విషెస్

మెగాస్టార్‌గా చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ ప్రత్యేక రోజున జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ హృదయాన్ని హత్తుకునే ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. చిన్ననాటి నుంచి చిరంజీవి తనకు కేవలం అన్నయ్య మాత్రమే కాదని, ఎప్పటికీ తన హీరోనే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చిరంజీవి కళాశాల చదువుల కోసం నర్సాపూర్ వెళ్లిన రోజులను గుర్తు చేసుకుంటూ, వేసవి సెలవుల్లో ఆయన ఇంటికి రావడం తమ కుటుంబానికి పండగలా ఉండేదని తెలిపారు. తిరిగి చదువుల కోసం వెళ్లిపోయినప్పుడు ఇంట్లో ఒక వెలితి కనిపించేదని, ఆయన తిరిగి వచ్చే వరకు ఆ ఆనందం ఉండేది కాదని భావోద్వేగంగా రాశారు. తన పాఠశాల రోజుల నుంచే అన్నయ్యపై తనకు ఎంతో గర్వం ఉండేదని పవన్ తెలిపారు. చిరంజీవి ఇంకా హీరో కాకముందే తన దృష్టిలో ఆయన హీరో అని చెప్పారు. పొడవాటి జుట్టు, బెల్‌బాటమ్ ప్యాంట్, కళ్లద్దాలు ధరించి తమ తండ్రి బు÷-లలెట్ బైక్ నడుపుతూ కనిపించే చిరంజీవిని చూసిన క్షణాలు ఇప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. చిరంజీవి తన కెరీర్ తొలినాళ్లలో సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా తమ కోసం తెచ్చిన బహుమతులను కూడా పవన్ గుర్తు చేసుకున్నారు. పెద్ద నీలిరంగు బ్యాగ్‌లో తన కోసం తీసుకొచ్చిన చిన్న లెగో హెలికాప్టర్, రిమోట్ కార్లు, రేసింగ్ ట్రాక్, కామిక్స్, మ్యూజిక్ టేపులు, టేప్ రికార్డర్, పెర్ఫ్యూమ్‌లు వంటి బహుమతులు తన చిన్ననాటి జ్ఞాపకాలలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని చెప్పారు. చిరంజీవి ఎప్పుడూ తమ ఇంటికి ఆనందాన్ని, చిరునవ్వులను తీసుకొచ్చేవారని తెలిపారు. దక్షిణాది, హిందీ చిత్ర పరిశ్రమల మధ్య సాంస్కృతిక వారధిగా చిరంజీవి కీలక పాత్ర పోషించారని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. సాంకేతికతపై ఆసక్తి, దాతృత్వం, కుటుంబంపై ప్రేమ, నటుడిగా సాధించిన అపారమైన విజయాలు.. కేంద్ర మంత్రిగా నిర్వహించిన బాధ్యతలు.. జాతీయ పురస్కారాలు, పద్మవిభూషణ్ వంటి అత్యున్నత గౌరవాలు అందుకున్నప్పటికీ ఆయనలో పనిచేయాలనే తపన మాత్రం ఎప్పుడూ తగ్గలేదని పేర్కొన్నారు. ఇటీవల ఆరోగ్యపరమైన చికిత్స తర్వాత కూడా చిరంజీవి ఎంతో వేగంగా కోలుకుని మళ్లీ షూటింగ్‌లకు వెళ్లడం ఆయనలోని అద్భుతమైన శక్తికి నిదర్శనమని పవన్ అన్నారు. ‘నగరం ఎప్పుడూ నిద్రపోనట్లే, ఆయన కూడా ఎప్పుడూ విశ్రమించరు. అందుకే ఆయన మా ప్రియమైన మెగాస్టార్.. నాకు మాత్రం ఎప్పటికీ నా ఏకైక హీరో‘ అంటూ పవన్ తన అన్నయ్యపై ఉన్న ప్రేమను చాటుకున్నారు.



# చిరు సినిమాకు కాకాగా టైటిల్

అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధానపాత్రలో బాబీ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీమ్ అప్‌డేట్ ఇచ్చింది. సినిమా టైటిల్‌ను ’కాకా’గా ఖరారు చేస్తూ ఓ వీడియోను షేర్ చేసింది. ఇందులో చిరంజీవి మధ్యతరగతి వ్యక్తిగా కనిపిస్తున్నారు. అక్వా సంస్థలో ఉద్యోగిగా చిరంజీవి సత్యం అనే పాత్రలో నటిస్తున్నారు. ’ఇది సత్యం మాట.. ఇంకా డౌటా’ అనే డైలాగు ఆయన పాత్ర స్వభావాన్ని తెలుపుతోంది. ఇందులో కనిపించిన ’ఐ లవ్ డాడీ’ అనే కీ చైన్‌కు.. ఫ్లాష్ బ్యాక్‌లో ఆయనకు తండ్రితో అనుబంధం ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. టైటిల్ రివీల్ అనంతరం యంగ్ అండ్ స్టైలిష్ లుక్‌లో గన్స్ పేలుస్తూ చిరంజీవి ఇచ్చిన మాస్ పోజు.. మెగా ఫ్యాన్స్‌కు వింటేజ్ చిరును గుర్తుచేస్తోంది. ఇక ’కాకా’ సినిమా సంక్రాంతి కానుకగా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది

# రాకా సినిమా కోసం ప్రత్యేక ప్రపంచం సృష్టి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ’రాకా’ పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అట్లీ తన గత చిత్రాలకు భిన్నంగా ఈసారి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌ను ఎంచుకోవడంతో.. ఈ సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటికే అల్లు అర్జున్ లుక్, అట్లీ మేకింగ్ స్టైల్ గురించి రకరకాల వార్తలు వైరల్ అవుతుండగా.. తాజాగా నటి మంచు లక్ష్మి చేసిన కామెంట్స్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఇటీవల మంచు లక్ష్మి ’రాకా’ షూటింగ్ జరుగుతున్న సెట్స్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. అక్కడ జరుగుతున్న చిత్రీకరణను చూసి తాను ఆశ్చర్యపోయానని ఆమె చెప్పుకొచ్చారు. ముఖ్యంగా సినిమా కోసం సృష్టించిన ప్రపంచం, భారీ సెట్స్, విజువల్ ఎలిమెంట్స్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఇప్పటివరకు తాను చూడని ఒక కొత్త ప్రపంచాన్ని అక్కడ చూశానని మంచు లక్ష్మి పేర్కొన్నారు. సినిమాలో భాగంగా కనిపించే కొన్ని జీవులు, ప్రాణుల డిజైన్లు కూడా తనను ఆశ్చర్యానికి గురిచేశాయని ఆమె వెల్లడించారు. దీంతో ’రాకా’ సాధారణ యాక్షన్ సినిమా కాదనే విషయం మరింత స్పష్టమవుతోందనే చర్చ మొదలైంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యం

--ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

--చిట్యాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



అక్షరకలం చిట్యాల

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా-రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మీ-సైదులు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిరిజన సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొర్ర రాంసింగ్ నాయక్



అక్షరకలం దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా (వర్కింగ్ ప్రెసిడెంట్) నల్లొండ జిల్లా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ ఎంపికయ్యారు. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన గిరిజన సర్పంచ్ సంఘం రాష్ట్ర ఆవిర్భావ సదస్సులో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గిరిజన సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్‌లో బంజారా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ శాసనసభ్యులతో ఒకరికి మంత్రి పదవి కేటాయించాలని కోరారు. అలాగే గిరిజన గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సర్పంచుల గౌరవ వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దేవరకొండ లో వన మహోత్సవం

అక్షరకలం దేవరకొండ



దేవరకొండలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'వన మహోత్సవం ' కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. దేవరకొండ ఖిల్లా పరిసరాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు 50 మొక్కలు నాటారు. ఈ ఏడాది పట్టణంలో 90,000 మొక్కలు నాటడమే లక్ష్యమని, అందుకోసం ప్రతి ఇంటికీ ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడంతో పాటు రహదారుల ఇరువైపులా నాటుతున్నామని తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి నాటడం కొంత ఆలస్యమైందని మున్సిపల్ కమిషనర్ శ్రీ రామదుర్గారెడ్డి వివరించారు. ఇకపై అన్ని వార్డుల్లో పచ్చదనాన్ని పెంపొందిస్తామని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏ. సంజీవయ్య, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ సర్కార్ బడి భవన నిర్మాణానికి దిక్కెవరు ?

అక్షరకలం హుజూర్నగర్



హుజూర్‌నగర్‌లోని ముత్యాలమ్మ వీధి ఎంపీపీఎస్ -1 పాఠశాల నూతన భవన నిర్మాణం నిలిచిపోవడంతో 100 మంది విద్యార్థులు రోడ్డుపైనే చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జనిగ సందీప్ ఆందోళన వ్యక్తం చేశారు. ?ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ హుజూర్‌నగర్ ఆర్డీవో కు ఆయన వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ పనులు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటుతున్నా పూర్తికాకపోవడంపై ఆయన నిలదీశారు. పాఠశాల నిధుల వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు సురక్షితమైన తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్పందించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం -- కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



నల్గొండ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత సమయంలో ప్రాజెక్టులను అందుబాటులోకి తెస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ?మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొని వివరాలను వెల్లడించారు. జిల్లాలోని పెండ్లిపాకల, చింతపల్లి, నెల్లికల్, కిష్టరాంపల్లి, దున్నపోతుల గండి, ఉదయ సముద్రం తదితర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ చెల్లింపుల కోసం ప్రభుత్వం రూ.371.82 కోట్లు విడుదల చేసింది. భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు రూ.181.43 కోట్లు పంపిణీ చేశారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ (=ద=) సమస్యలపై ప్రతిరోజూ, ప్రతి వారాంతంలో ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులకు త్వరితగతిన చెల్లింపులు పూర్తి చేయాలి. ?భూసేకరణ, పునరావాసం, అటవీ భూముల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. ?రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణకు ప్రభుత్వం రూ.6,000 కోట్లు విడుదల చేసిందని, కలెక్టర్ల పీడీఏఫ్ ఖాతాల్లో ఉన్న నిధులను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని స్పష్టం చేశారు. ?ఈ కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సెక్రెటరీ శ్రీధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతుకు 'పెద్ద' దిగుబడి

మద్దతు ధరతో భారీ ఊరట !

రైతులకు ఇబ్బందులు కలగొద్దు

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

పత్తి మద్దతు ధర రూ. 8,867

ముందస్తు చర్యలకు కలెక్టర్ ఆదేశం

కొనుగోళ్లపై కలెక్టరేట్‌లో సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఈ సంవత్సరం పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో 2026- 27 సంవత్సరం పత్తి మద్దతు ధర, సేకరణ పై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం పత్తి మద్దతు ధరను క్వింటాలుకు రూ. 8100 నుండి రూ. 8867 రూపాయలకు పెంచిందని, గత సంవత్సరంతో పోలిస్తే ఇది రూ. 557 రూపాయలు అధికమని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 6శాతం పెరిగిందని, రెండు లక్షల 40 వేల హెక్టార్లలో రైతులు పత్తి పండిస్తున్నారని, సుమారు 14 లక్షల క్వింటాళ్ల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పత్తి కొనుగోలుకు గాను జిల్లాలో 31 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, అక్టోబర్ లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ వెల్లడించారు. పత్తి సేకరణలో గత సంవత్సరం ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పత్తికి మద్దతు ధర పొందేందుకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని, ముందుగా క్రాప్ బుకింగ్ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, పత్తి పంట క్రాప్ బుకింగ్ ముందుగా పూర్తి చేయాలని, పత్తిని పండించిన రైతు పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో ముందు నుండే అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్దతు ధర రూ. 8867 రూపాయలు పొందేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉండాలని, అలాగే ఎలాంటి దుమ్ము లేకుండా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే



విధంగా అవగాహన కల్పించాలని, కపస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే పత్తి కొనుగోళ్లకు అవకాశం ఉందని, 8 రోజుల ముందు స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, అయితే ప్రైవేటు జిన్నింగ్ మిల్లులు ద్వారా పత్తి కొనుగోలు చేస్తే మద్దతు ధరను మించి కొనుగోలు చేసే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. పత్తి కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితులలో వ్యాపారులు మోసం చేయకూడదని, నాణ్యత ప్రమాణాలు ఉన్నప్పటికీ లేనట్లుగా చూపించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పత్తి కొనుగోళ్ల సమయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందిని కూడా నియమిస్తామని, సిసిఐ తో పాటు, మార్కెటింగ్ ఇతర అధికారులు పత్తి రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. గత సంవత్సరం జిల్లాలోని జిన్నింగ్ మిల్లులకు కాకుండా వరంగల్, జనగాం జిన్నింగ్ మిల్లులకు ఎక్కువగా పత్తిని కేటాయించడం వల్ల జిల్లా రైతులు ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఎక్కువగా భరించాల్సి వచ్చిందని, జిన్నింగ్ మిల్లుల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈ సంవత్సరం ముందుగా జిల్లాలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని కేటాయించిన తర్వాతే ఇతర జిల్లాల కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని సమావేశం తీర్మానించింది. దేవరకొండ, నకిరేకల్, మునుగోడు తదితర ప్రాంతాల నుండి పత్తి ఎక్కువగా వస్తున్నందున ప్రతి కొనుగోళ్ల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ,త్వరగా ప్రతిని కొనుగోలు చేసే విధంగా అవసరమైన సహకారం అందించాలని అడిషనల్ ఎస్పీ రమేష్ తో కలెక్టర్ కోరారు. మిల్లుల వద్ద ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరగా కొనుగోలు చేసే విధంగా పత్తి నాణ్యత ప్రమాణాలపై పత్తి రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే పత్తి అమ్మిన రైతులకు సకాలంలో చెల్లింపులు చేసేలా ఎఫ్ సి ఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి వేళ్ళ తేమశాతం ఎలా తెలుసుకోవాలో రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి జిన్నింగ్ మిల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్తి నాణ్యత ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ ,తదితర అంశాలపై స్థానిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,సి సి ఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్ అగర్వాల్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పత్తి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, పత్తి మార్కెట్ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పత్తి మిల్లుల ఓనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీవో ఇవ్వకుంటే సమ్మె తప్పదు -- సిఐటియు హెచ్చరిక

అక్షరకలం నల్గొండ

గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాల్లోనే జీవో విడుదల చేసి వేతనాలు పెంచాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెతో పాటు 'చలో హైదరాబాద్' చేపడతామని సిఐటియు (తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్) రాష్ట్ర కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ?కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రెండవ రోజు రిలే నిరాహార దీక్షల ప్రారంభంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నా కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన కనీస వేతనాలు, మల్టీపర్పస్ విధాన రద్దు, ఆరోగ్య బీమా హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే నెరవేర్చాలని, తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుని పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏర్పుల యాదయ్య, పోలే సత్యనారాయణ, జెర్రిపోతుల ధనంజయ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

--- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

అక్షరకలం నల్గొండ

భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటి సంరక్షించాలని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతీ విద్యార్థి ఒక మొక్కను నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు దాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 'వన మహోత్సవ'



కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి నగరంలో పచ్చదనాన్ని పెంచాలన్నారు. చెట్లు ప్రాణవాయువును అందించడమే కాకుండా వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలాల పరిరక్షణకు, వాతావరణ సమతుల్యతకు దోహదపడతాయని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అభివృద్ధికి తోడు పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నల్గొండ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహమ్మద్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, పెరిక స్వాతి, మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, డీఈఈ పి. అశోక్ కుమార్, ఏఈ వి. దిలీప్ భార్గవ, అసీం బాబా, శానిటరీ సూపర్‌వైజర్ గద్దం శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, హరితహారం సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## కంచనపల్లి ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థుల విద్యా ప్రమాణాల పరిశీలన





## చదవడం, రాయడంతో పాటు పదాలకు అర్థాలు నేర్పాలని ఉపాధ్యాయులకు ఆదేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

విద్యార్థులలో కనీస విద్య సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, కంచనపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి చదవడం ,రాయడంతో పాటు, తెలుగు ,ఇంగ్లీష్ లలో పదాలకు అర్థాలు తెలిసే విధంగా నేర్పించాలని, ప్రాథమిక స్థాయిలో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందినప్పుడే పై తరగతులకు వెళ్లిన సందర్భంలో విషయం సులభంగా అర్థమవుతుందని, ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అలాగే కొత్త పదాలకు అర్థాలతో పాటు, చదవడం, రాయడం ప్రాక్టీస్ చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ యూనిఫామ్స్ గురించి అడిగారు. అందరికీ యూనిఫామ్ అందించడం జరుగుతుందని, యూనిఫాం వచ్చినవారు సరైన విధంగా ఉన్నది సరిచూసుకోవాలని, అవసరమైతే పాఠశాలలోనే ఆల్టరేషన్ చేయించేందుకు టైలర్లను పాఠశాలకు పిలిపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ మహేశ్వరి తో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుదలకు స తరచు పాఠశాలను సందర్శించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు.

# హరిత సంకల్పం... సంరక్షణే ప్రధాన లక్ష్యం

## -- నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలి

## -- నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో రహదారికిరువైపులా 800 మొక్కలు నాటగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద జిల్లాలో ఈ సంవత్సరం 57 లక్షల 70000 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేశామని, తక్కిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం వనమహోత్సవం కింద రాష్ట్రవ్యాప్తంగా సామూహికంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతున్నదని, అన్ని ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని, జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని, ఇందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను వినియోగించుకోవాలని,అవసరమైతే విబిజీరామ్ జీ కింద వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలకు నీరు అందించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించుకోవాలని చెప్పారు. గ్రామ సర్పంచ్ వి. రమేష్, డిఎఫ్ఓ రాజశేఖర్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్, ఉపసర్పంచ్ జే .కే .సతీష్,మాజీ జెడ్పిటిసిలు, గుమ్మల మోహన్ రెడ్డి ,వంగురు లక్ష్మయ్య, కోదండపూర్ సర్పంచ్ రాణి వెంకన్న, ఎంపీడీవో యాకూబ్, తదితరులు ఉన్నారు.

# తప్పుడు వార్తలతో పరువు తీశారు

## -- మీడియా ఛానల్స్ పై చర్యలు తీసుకోవాలని

## చండూరులో ఆర్యవైశ్యుల ఆందోళన

అక్షరకలం, చండూరు



మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఇటీవల జరిగిన వడ్ల దొంగతనం వ్యవహారంలో, సరైన ఆధారాలు లేకుండా ప్రముఖ వ్యాపారి తేలుకుంట్ల జానయ్య అనే వ్యక్తిపై కొన్ని టీవీ చానల్స్ లో మరియు వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేయడం కలకలం రేపింది. తాను చేయని నేరానికి తనను బాధ్యుడిని చేస్తూ కథనాలు ప్రసారం చేసి సమాజంలో తన పరువుకు భంగం కలిగించారని జానయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ?ఈ అసత్య ప్రచారానికి నిరసనగా మంగళవారం చండూరు పట్టణంలోని ప్రధాన సెంటర్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్థానికులతో కలిసి ఆయన భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మీడియా ఛానల్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలు రాయడం దారుణమని ధర్నాలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం పెద్దలు మండిపడ్డారు. ?అనంతరం, బాధితుడు తేలుకుంట్ల జానయ్య ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సదరు కొన్ని టీవీ ఛానల్స్ మరియు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

?ఆర్యవైశ్య సంఘం డిమాండ్:

ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా జానయ్యపై తప్పుడు వార్తలు ప్రసారం చేసి ఆయన గౌరవానికి భంగం కలిగించిన మీడియా చానల్స్ పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధితుడికి బహిరంగ క్షమాపణ చెప్పాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ?ఈ ఆందోళన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వ్యాపారులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జానయ్యకు మద్దతు తెలిపారు.

# విద్యార్థుల నడవడికపై 'స్పెషల్ ఐ'

## -- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## -- వార్డెన్లు, టీచర్లకు బాధ్యత చెప్పిన కలెక్టర్ చంద్రశేఖర్

## -- మౌలిక వసతులపై ఊపేసిన సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

విద్యార్థుల చదువులు, ప్రవర్తనపై వార్డెన్లు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిస కాకుండా వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని గమనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్‌సీఓలు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వార్డెన్లు, ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు కనిపించినా, వారు ఏమైనా చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నా వెంటనే గుర్తించి తగిన విధంగా కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు.సంక్షేమ శాఖల పరిధిలోని హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మిషన్ భగీరథ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో మిగిలి ఉన్న పనులను టెండర్లు పిలిచి తక్కువ సమయంలోనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.హాస్టళ్లలో టాయిలెట్లు, బాత్రూమ్‌లు, కాంపౌండ్ వాల్, లైబ్రరీ, వైరింగ్, శానిటేషన్, ఇంటర్నెట్ కనెక్షన్ వంటి సౌకర్యాలను పూర్తి చేయాలని అన్నారు. పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. కిటికీలు, తలుపులు, ఎలక్ట్రికల్ ఫ్యాన్లు, గ్యాలరీలకు సంబంధించిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు.

అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,దేవరకొండ హాస్టల్‌లో నీటి సమస్య ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి విద్యార్థులకు నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, హాస్టళ్లలో విద్యార్థులకు కూడా నీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, శారీరక దృఢత్వం పెంపొందించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు సమన్వయంతో పనిచేసి హాస్టళ్లు, పాఠశాలల్లో మిగిలిన అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి డి శశికళ, బీసీ సంక్షేమ అధికారి సంజీవ,మైనార్టీ కార్పొరేషన్ అధికారి విజయేందర్ రెడ్డి , పంచాయత్ రాజ్ అధికారి గిరిధర్,మిషన్ భగీరథ డి ఈ శాంతకుమారి, ఆర్సిఓలు, ఇంజనీర్లు హాజరయ్యారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎస్ఐ సీత పాండు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాచకొండ రమేష్ బాబు

అక్షర కలం, చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సీత పాండుని మర్యాదపూర్వకంగా కలిశారు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,నారాయణపురం మండలం మహమ్మదాబాద్ గ్రామ 5వ వార్డు మెంబర్ దంటిక అశోక్ కుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు ఎస్సై కి శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని,యువత గంజాయి డ్రగ్స్,బారిన పడకుండా తమ జీవితాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించడమే నిజమైన పర్యావరణ పరిరక్షణ,

తుంగతుర్తిఆగస్టు 25 (అక్షర కలం)



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని సంరక్షించాలని గ్రామ సర్పంచ్ బికోజి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని బాపన్ బాయి గ్రామంలో వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరూ కలిసికట్టుగా కృషి చేసినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

## కేంద్ర ప్రభుత్వ వైఖరిపై దళిత బహుజనులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి ఆగస్టు 25 ( అక్షర కలం):



ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ఉందని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను తొలగిస్తామని చెప్పడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు .భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, కులం, మతం ఆధారంగా ప్రజల హక్కుల విషయంలో వివక్ష చూపడం సమాజానికి మంచిది కాదన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశాన్ని వివాదాస్పదం చేస్తూ, వారికి రిజర్వేషన్లు ఎందుకంటూ ప్రశ్నించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.చారిత్రకంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో నిజమైన సమానత్వం పూర్తిస్థాయిలో అమలైతే రిజర్వేషన్ల అవసరం ఉండకపోవచ్చని, అయితే స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సమాజంలో అసమానతలు కొనసాగుతున్నందున రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం సూత్రాలకు అనుగుణంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మొండి వైఖరిని విడనాడి దళిత బహుజనుల హక్కులను పరిరక్షించాలని కోరారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా దళిత బహుజనులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు.

# నల్గొండ జిల్లా గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నల్గొండ, ఆగస్టు 25: అక్షర కలం



తెలంగాణ గౌడ సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జీఎల్ గార్డెన్‌లో జిల్లా గౌడ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీ నకరికంటి కాశయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర కోశాధికారి రవి గౌడ్ తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు కలిపి సుమారు 300 మంది వరకు సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నకరికంటి కాశయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పొన్నం లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. నూతన కమిటీ గౌడ సంఘం అభివృద్ధికి, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు గౌడ్ వడ్డే పల్లి గోపాల్ గౌడ్, ఆకునూరి నారాయణ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, సైదులు గౌడ్ జేరి పోతుల శంకర్ గౌడ్ ఇతగోని వేంకటేశ్వర్లు సుర్గి యాదగిరి కొప్పు కృష్ణ వేముల నర్సింహ సతయ ఎ సైదులు స్త్ర కృష్ణ లాలయ్య బండారి గోవర్ధన్ యరుకలి శంకర్ గౌడ్ పేరు పలువురు గౌడ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి....

- పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి.....
- మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



మెదక్, ఆగస్టు 25(అక్షరకలం)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డీఎఫ్ఓ జో.జి , డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి తో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వన మహోత్సవం కింద 31 లక్షల 95 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు .19 లక్షల 43వేల 654 మొక్కలు నాటి .60.83 %.శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థినిలు అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఘనపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ......



కొల్చారం, ఆగస్టు 25( అక్షర కల )

కొల్చారం మండలం చిన్నఘనపూర్ గ్రామంలో మంగళవారం ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఆహార భద్రత కల్పించే స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ సద్విని తీసుకొని ప్రతి ఒక్కరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోవాలని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నర్సింలు, రేషన్ డీలర్ వడ్ల సత్యనారాయణ, అంగన్వాడి సిబ్బంది భాగ్యమ్మ, లక్ష్మి, మంద నాగయ్య, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పాయే

### ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:

అర్హులైన ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దకోడూరులో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డులు ఇవ్వడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులు దూరమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీమ్, సర్పంచ్ సునీత, కాంగ్రెస్, నాయకులు సామల సంతోష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పర్షరాం,పొన్నాల రాజేష్,కొమ్ము ప్రశాంత్, హరీ బాబు, చంద్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25 :

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అత్యంత అవసరమని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ అన్నారు. మంగళవారంవనమహోత్సవంలో భాగంగా చిన్నకోడూరు, అల్లీపూర్, పెద్దకోడూరు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలను మనం సంరక్షిస్తే అవి వృక్షాలుగా మారి మనల్ని రక్షిస్తాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, ఎంపీఓ శ్రీనివాస్ రావ్,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కుంభాల మణెమ్మ, ఉప సర్పంచ్ కొలనుపాక శ్రీనివాసరెడ్డి, కన్నా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాకాల భూపతి రెడ్డి, ఎండి సలీం, డిసిసి ప్రధాన కార్యదర్శి సంద బోయిన పరశురాం, పొన్నాల రాజేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు అనంతగిరి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని



గణేష్, సీనియర్ నాయకులు కొరిమిరాజు, మహేందర్ రెడ్డి, కాల్వ జగన్, బర్ల స్వామి, హరిబాబు, గొట్టిపర్తి చందు, కనుకయ్య ,అధికారులు, ఎంపీడీవో జనార్ధన్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### తూనికలు కొలతల జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి శివరంజని

### ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:



పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తూనికలు కొలతల జిల్లా అధికారి, నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, మైసంపల్లి గ్రామాల్లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఆయా గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి నరేశ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మొక్కలను ప్రతి ఇంటికి కనీసం పది చొప్పున అందించి, వాటిని నాటి సంరక్షించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే సమయంలో విద్యుత్ తీగల కింద మొక్కలు నాటకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. భవిష్యత్‌లో చెట్లు పెరిగిన తర్వాత విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడవులు అంతరించిపోవడం, పచ్చదనం తగ్గిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చదనం తగ్గడం వల్ల వర్షపాతంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటిన మొక్కలను చిన్నారుల మాదిరిగా ప్రేమగాసంరక్షించాలని పిలుపునిచ్చారు.వన మహోత్సవంలో భాగంగా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రభాకర్‌రావు, ఎంపీఓ కనకరాజు, ఏపీఓ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి బిజెపి లడాయి

### బిజెపి కార్యాలయంలో 48గంటల దీక్షకు మద్దతు తెలిపిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజినీకర్ రెడ్డి



అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో చేపట్టిన 48 గంటల దీక్షకు సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా రజనీకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ్ జిల్లా ఉపాధ్యకుడు పరకాల తిరుపతిరెడ్డి,కటుకూరిభూపాల్, తోట సమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీలో ఘనంగా మెగా ప్లాంటేషన్

### పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నంగునూర్ జూనియర్ కాలేజీ ఆవరణలో మంగళవారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కే. శివకోటి కలిసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. నంగునూర్‌ను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్,, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు, బీనబోయిన అశోక్, రాగుల అశోక్, సిర్రం భాను, సీఏలు జహీర్,స్వప్న, సుజాత,లావణ్యతో పాటు గ్రామస్థాయి సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.



## మానవాళికి సమానత్వం ఐకమత్యం 'మిలాదున్నభి' ఆగమనం ఖురాన్

అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:

మిలాదున్నభి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో మంగళవారం "సలామే నూరే మిలాదున్నభి" చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు.



అందరికి మిలాదున్నభి ముబారక్ తెలియజేస్తూ, పండుగలు మానవాళిని సంస్కృతి ఐక్యతకు పుణరంకితం చేసి మానవ జీవితాలను కళావంతం చేస్తాయి.మిలాదున్నభి మహాప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజు అసమానతలు మద్యపానఅరాచకాలు మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న అరేబియాఎడారిలో జన్మించి మానవత్వం సమానత్వం పరిమళించే ఒయాసిస్సులా మానవాళి మానవతా విలువలను ప్రపంచానికి అనతికాలంలోనే తన గుణ గణ ఆచరణలతో శత్రువులను విమర్శకులను సహితం మంత్రముగ్ధులను గావిస్తూ ప్రపంచానికి మహా ప్రవక్తగా సన్మార్గ మార్గ దర్శకుడైనాడు. మిలాదున్నభి శాంతి సహజీవనం ఐక్యత అభివృద్ధి అందించాలని ముఖ్యంగా సంయమనంతో ఒకరిభావాలు ఒకరు గౌరవించుకొని మానవాళికి ఆత్మీయభారతం ఐక్యత సహనం ప్రపంచానికి చాటాలని సలాం నూరే మిలాదున్నభి అందరికి సంతోషాలను పంచాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, మొహ్మద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ (బిందేశ్వరి ప్రసాద్ మండల్) జయంతి ఘనంగా నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ బీసీ జేఏసీ నేతలు

అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 25:

బీపీ మండల్ (బిందేశ్వరి ప్రసాద్ మండల్) జయంతిని సిద్దిపేట జిల్లా కేంద్రంలో బి జె ఆర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ నేతలు పాల్గొని జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ బీపీ మండల్ 1918 ఆగస్ట్ 25న బీహార్‌లోని మాధేపురా సమీపంలోని ముర్హో గ్రామంలో జన్మించారు. బీహార్ మాజీముఖ్యమంత్రిగా,పార్లమెంటుసభ్యుడిగాసేవలందించారు.మండల్ కమిషన్ దేశంలో సామాజికంగా,విద్యాపరంగా వెనుకబడిన తరగతులను (ఓబీసీ) గుర్తించడానికి 1979లో ఏర్పాటైన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు ఆయన అధ్యక్షతవహించారు.సిఫారసులు 3743 వెనుకబడిన తరగతులని ఓబీసీలుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కమిషన్ చారిత్రాత్మక సిఫారసు చేసింది అన్నారు.ఈ కార్యక్రమంలో ,ఎస్ డి ఎఫ్ సామాజిక ప్రజాస్వామ్యవాదుల సమాఖ్య చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్,బోయ రాములు, బీసీ ఎస్సీ ఎస్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తెల్జేరు శ్రీనివాస్,వనం రమేష్, అశోక్, రాజాగౌడ్,బీమసేన,ప్రశాంత్,సంతోష్,మాస్(బీసీ) రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభురాజ్ గంగపుత్ర,తలారి ప్రవీణ్,లక్కరసు ప్రభాకర్ వర్మ, మామిండ్ల ఐలయ్య యాదవ్, దరిపల్లి శ్రీనివాస్, కాముని నగేష్, పయ్యావుల రాములు యాదవ్, సందెబోయిన నాగరాజు, వల్లాల సంతోష్ గౌడ్, పడిగే ప్రశాంతు ముదిరాజ్, గంధం రాజు యాదవ్, పయ్యావులమల్లేశం ,తరిగొప్పుల రామచంద్రం ,మామిండ్ల రాము, వ్యాసబట్టు దయానంద రాజు, సింగబట్టు రామరాజు, తాళ్లపల్లి రాజు గౌడ్, నెమలి సుభాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# కంచర్ల శ్రీను రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బీసీ సంఘం నేతలు.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-

ఇల్లందు ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలని గత నాలుగు రోజులుగా ఇల్లందు పాత బస్టాండ్ లో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కంచర్ల శ్రీనివాసుల దీక్షా శిబిరాన్ని మంగళవారం సందర్శించి ఆయనకు పూర్తి సంఘీభావాన్ని మద్దతును ప్రకటించారు. జై భారత్ బీసీ సంఘం పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు వెలిమిశెట్టి వీరన్న, బీసీ సంఘం జిల్లా నాయకులు బంటు ఐలయ్య,సింగు నరసింహారావు (కీన్ టైలర్), టైలర్ భాస్కర్లు కంచర్ల శ్రీనివాసుకు పూలదండలు వేసి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర కలిగి బొగ్గుకు పుట్టినిల్లు, దక్షిణ భారతదేశానికి నల్ల బంగారాన్ని అందిస్తూ వెలుగులు నింపిన ఇల్లెందు నేడు పాలకుల నిర్లక్ష్యంతో అన్యాయమైపోతుందన్నారు, గతంలో ఇల్లందులో ఉన్న రాష్ట్ర ఫారెస్ట్ ట్రైనింగ్ కార్యాలయాన్ని తరలించుకుపోయారని, గతంలో ఎప్పుడో రావలసిన మంజూరైన బస్సు డిపోను సైతం తరలించారని, బ్రిటిష్ కాలం నుండి ఉన్న ప్యాసింజర్ రైలును తరలించి కేంద్ర రాష్ట్ర పాలకులు ఇల్లెందుకు తీరని అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గుకు పుట్టినిల్లు




అయిన ఇల్లందు బొగ్గు బావులు నిర్వీర్యమైపోతున్న దశలో పోచపల్లి ప్రాజెక్టు కూడా మోక్షం లభించడం లేదని ఇల్లందువాసులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి స్థితిలో ఇల్లందు ప్యాసింజర్ రైలును పునరుద్ధరిస్తే కొంతలో కొంతైనా ఇల్లందు అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా ఇల్లందు అభివృద్ధికి మనుగడకు ప్యాసింజర్ రైలును పునర్ధించేందుకు ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నడుము కట్టాలని, వారి నిరంతర కృషితో ప్యాసింజర్ రైలును పునర్దించవచ్చని వారు తెలిపారు. రైలు సాధన కోసం కంచర్ల శ్రీను ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష ను స్ఫూర్తిగా తీసుకొని ఇల్లెందు అఖిలపక్ష నాయకులు ఎంపీ బలరాం నాయక్ ను, శాసన సభ్యులు కోరం కనకయ్యను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి విన్నపాలు విజ్ఞాపనలు చేసి రైలు పునరుద్ధించేంతవరకు పోరాటం చేయాలని వారు కోరారు.

## ఆర్టీసీ కార్మికుల ఒక్క రోజు నిరాహార దీక్ష విజయవంతం.



అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ (సిఐటియు అనుబంధం ) ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు కొత్త బస్టాండ్ ఆవరణ ఎదుట ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. తొలుత మంగళవారం ఈ నిరాహార దీక్ష శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్ ప్రారంభించగా సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ప్రసంగించారు. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని ఇ డి కమిటీలో చర్చించి ఆమోదించి అంగీకరించిన అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలతో చర్చించి యుద్ధ ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో ఆర్టీసీ కార్మికులకు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలను విస్మరించి నిర్లక్ష్యం చేస్తున్నారని నేటికీ అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికీ అనేకసార్లు మెమొరండాలు, నిరసనలు, వినతి పత్రాలు అందించినప్పటికీ దున్నపోతుపై వర్షం కురిసిన మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఆయన విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల పై నిర్లక్ష్యం తగదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ ఆర్టీసీ కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆర్టీసీ కార్మికులు తీసుకునే పరిణామాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో సిఐటియు జిల్లా నాయకులు తాళ్ల కృష్ణ, ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఇల్లందు బ్రాంచ్ డిపో అధ్యక్షులు అంజయ్య, కార్యదర్శి ఐ వెంకటేశ్వర్లు, పిఎల్ రావు, డి విలు, నసురుద్దీన్, ఏ. కోటయ్య,జి సంజీవరావు,పి.సురేష్, జి. రవీందర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం మోహన్ రావు , నామ శ్రీనివాస్, కే.అశోక్, ఏ. ఉమాదేవి, వీ. కృష్ణకుమారి, వి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు దివంగత నేత సారంపల్లికి ఘనంగా నివాళులర్పించారు






అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సారంపల్లి మల్లారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.మల్లారెడ్డి సోమవారం మృతి చెందగా సందర్శకుల కోసం పార్థివదేహాన్ని హైదరాబాద్ చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సీపీఐ (ఎం)రాష్ట్ర కార్యాలయంలో ఎం.బీ.భవన్ లో మంగళవారం కొంతసేపు ఉంచారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మల్లారెడ్డికి సంపూర్ణ అవగాహన ఉండేదన్నారు.రైతుల న్యాయమైన హక్కుల సాధనకు, సంక్షేమానికి, అభ్యున్నతికి తన జీవిత పర్యంతం పాటుపడ్డారని కొనియాడారు.ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి,సీపీఎం,రైతన్నలకు తీరని లోటని,అది పూడ్చలేనిదన్నారు.దివంగత నేత మల్లారెడ్డి మృతి పట్ల ఎంపీ రవిచంద్ర సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కార్యదర్శి జాన్ వెస్లీ,ఇతర సీనియర్ నాయకులు,ఆయన అనుచరులు, కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## "మలక్పేట్ యశోదా హాస్పిటల్ లో" ఆర్థ్రోస్కోపిక్ రొటేటర్ కఫ్ రిపేర్ సర్ అక్రోమియల్ డీకంప్రెషన్ ం ఎంజీహెచ్ఎల్ ఢ ఐజీహెచ్ఎల్ క్యాప్సులర్ రిలీజ్తో డబుల్ రో రిపేర్ విజయవంతం

అక్షర కలం/ ఖమ్మం నగరం :




ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ , స్పోర్ట్స్ ఇంజ్యూరీస్ ఢ ఆర్థ్రోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం , డాక్టర్ జి నరేష్ మాట్లాడుతూ భుజంలో నొప్పి వస్తే వయసు ప్రభావమో , ఎక్కువగా పనిచేయడం వల్లనో లేదా సాధారణ కండరాల నొప్పిగానో భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు . అయితే నొప్పి తగ్గకుండా కొనసాగుతూ చెయ్యి పైకి ఎత్తడం లేదా కదిలించడం కష్టంగా మారితే అది రొటేటర్ కఫ్ టియర్ కావచ్చు . భుజం కీలును స్థిరంగా ఉంచడంతో పాటు చెయ్యి కదలికలకు సహాయపడే టెండన్లు చీలిపోవడాన్ని రొటేటర్ కఫ్ టియర్ అంటారు . దీనికి సకాలంలో చికిత్స అందించకపోతే చీలిక మరింత పెరిగి నొప్పి , బలహీనత , భుజం కదలికలు తగ్గిపోవడంతో పాటు రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారవచ్చు . సకాలంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించి అత్యాధునిక ఆర్థ్రోస్కోపిక్ చికిత్స తీసుకోవడం ద్వారా దెబ్బతిన్న టెండన్ను సరిచేసి భుజం పనితీరును పునరుద్ధరించవచ్చు . ఇటువంటి సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 57 ఏళ్ల పులిచింతల బాణమ్మకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యబృందం విజయవంతంగా చికిత్స అందించింది . ఆమె కొంతకాలంగా కుడి భుజంలో నిరంతర నొప్పితో పాటు చెయ్యి కదలికలు తగ్గిపోవడంతో బాధపడుతున్నారు . సమగ్ర వైద్య పరీక్షలు , అవసరమైన పరీక్షలను అనంతరం ఆమె కుడి భుజంలో రొటేటర్ కఫ్ టియర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు . టెండన్ చీలిక స్వభావంతో పాటు భుజం కదలికలు పరిమితం కావడాన్ని పరిగణనలోకి తీసుకుని , దెబ్బతిన్న రొటేటర్ కఫ్ను సరిచేసి భుజం కదలికలను మెరుగుపరిచేందుకు అత్యాధునిక ఆర్థ్రోస్కోపిక్ రిపేర్ చేయాలని వైద్యబృందం నిర్ణయించింది . రొటేటర్ కఫ్ రిపేర్ తర్వాత విజయవంతంగా కోలుకోవడం . ప్రణాళికాబద్ధమైన పునరావాసం కూడా అంతే కీలకం . ప్రారంభ దశలో భుజాన్ని తగిన విధంగా స్థిరంగా ఉంచడం , ఆ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో క్రమంగా కదలిక వ్యాయామాలు , ఫిజియోథెరపీ చేయడం ద్వారా భుజం కదలికలు , పనితీరును తిరిగి పొందవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్ , నాగార్జున , జాన్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ యశోద మెడికల్ సెంటర్ మరియు పేషెంట్ భాషమ్మ , అటెండర్ బిందు పాల్గొన్నారు .

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు...

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజక వర్గానికి 1,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్ల చొప్పున, ఒక్కో యూనిట్ విలువ 12 వేలు 100 శాతం ఉచిత సబ్సిడీపై అర్హులైన బీసీ మహిళలకు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



## అంత్యక్రియలకు రూ.25 వేల ఆర్థిక సాయం

మహమ్మదాబాద్, ఆగస్టు 25 (అక్షరకలం):

మండల కేంద్రానికి చెందిన ఈనాడు రిపోర్టర్ గుల్ల దస్తయ్య భార్య గుల్ల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల ఉమ్మడి మండలాల జర్నలిస్టులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దుఃఖంలో ఉన్న దస్తయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు తమ వంతు సహాయంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. గండీడ్ మండలం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు బోయిన గోపాల్, మహమ్మదాబాద్ మండలం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు కొత్త గోపాల్ అధ్యక్షతన ఉమ్మడి మండలాల జర్నలిస్టులు ఈ మొత్తాన్ని సమకూర్చారు. అనంతరం రూ.25 వేల నగదును గుల్ల దస్తయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గుల్ల దస్తయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాలకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.






## తాజుద్దీన్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ నేత మహమ్మద్ తాజుద్దీన్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. పార్టీ బలోపేతానికి తాజుద్దీన్ ఎంతో కృషి చేశారని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే వారని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ వర్గాలకు, వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. తాజుద్దీన్ కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు.

## భద్రాచలం నుండి ద్వారకా తిరుమల వెళ్ళు భక్తుల కొరకు భద్రాచలం డిపో నుండి బస్సులు ఏర్పాటు. - డిపో మేనేజర్ రంగయ్య,

అక్షర కలం / భద్రాచలం





భద్రాచలం పరిసరప్రాంతాలనుండి ద్వారకాతిరుమలవెంకటేశ్వరస్వామినిదర్శించుకొనువారికిఒకగాజుభద్రాచలండిపోనుండిరెండుబస్సులుఏర్పాటుచేయడంజరిగిందనిభద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య, మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి బస్సు ఉదయం 5.00గంటలకుభద్రాచలంనుండిబయలుదేరి10.00గంటలకుద్వారకాతిరుమలచేరుకుంటుందని,తిరిగిద్వారకా తిరుమల నుండి మధ్యాహ్నం 12.00గంటలకుబయలుదేరిసాయంత్రం5.00గంటలకుభద్రాచలంచేరుకుంటుందనిఆయన అన్నారు.అలాగేరెండవబస్సుఉదయం6.45గంటలకు భద్రాచలం నుండి బయలుదేరి 11.45గంటలకుద్వారకాతిరుమలచేరుకుంటుందని,తిరిగి మధ్యాహ్నం 1.30గంటలకుబయలుదేరిసాయంత్రం6.30గంటలకుభద్రాచలంచేరుకుంటుందని ఆయన అన్నారు. ఇట్టిబస్సు వయ పాల్వంచ,జగన్నాధపురం,దమ్మపేట,చింతలపూడి ద్వారాద్వారకాతిరుమలవెళ్తుందని,ఈబస్సులకు చార్జీలు పెద్దలకు 170 రూపాయలు మరియుపిల్లలకు 90రూపాయల వరకుఉంటుందనిఆయనఅన్నారు.కావునద్వారకాతిరుమలకువెళ్ళేప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనిఆయనఅన్నారు.

## ప్రమాదానికి గురైన గ్రామపంచాయతీ తాత్కాలిక కార్మికుడికిమెరుగైనవైద్యం అందించాలి. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే. రమేష్,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలంగ్రామపంచాయతీపరిధిలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదానికి గురైన తాత్కాలికకార్మికుడికిమెరుగైనవైద్యంఅందించాలని,ఆయనకుటుంబాన్నిఅన్నివిధాలుగాఆదుకోవాలనిసీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్, డిమాండ్ చేశారు.ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడిని సీఐటీయూ నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కార్మికుడిఆరోగ్యపరిస్థితినివైద్యులనుఅడిగితెలుసుకున్నారు.ఏజే.రమేష్,మాట్లాడుతూ,గ్రామపంచాయతీలో తాత్కాలిక కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పారిశుద్ధ్యం,ప్రజలకు అవసరమైనవివిధసేవలనుఅందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ ప్రమాదానికి గురైన కార్మికుడికిమెరుగైనవైద్యంఅందించడంతో పాటు,అవసరమైతే ఉన్నత వైద్యం కోసం మెరుగైన ఆసుపత్రికి తరలించాలనికోరారు.ప్రమాదంకారణంగా కార్మికుడి కుటుంబంఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా తక్షణ ఆర్థికసహాయంఅందించాలని,చికిత్సకు అయ్యే ఖర్చులను భరించాలని గ్రామపంచాయతీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.కార్మికకుటుంబాన్నిఆదుకునేబాధ్యతనుగ్రామపంచాయతీతీసుకోవాలనిఅన్నారు.తాత్కాలిక కార్మికులకుభద్రతాచర్యలు,ప్రమాద బీమా,మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని,విధినిర్వహణలోకార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ గద్దం.స్వామి,ఎర్రంశెట్టి.వెంకట రామారావు,నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎస్పీ డి.జానకి

## భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ

**మహబూబ్‌నగర్. ఆగస్టు 25 అక్షర కలం :**

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు.

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓపికగా విని, చట్టపరమైన పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ద్వారా పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని తెలిపారు.

స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల తీరు, పెండింగ్ కేసులు, తీవ్రమైన కేసులు, రౌడీషీట్లు, అనుమానితుల వివరాలు, బైండోవర్ కేసులు, వారెంట్ల అమలు, బీట్ వ్యవస్థ, నేరస్థుల కదలికలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచుతూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**జాతీయ రహదారిపై ప్రత్యేక నిఘా**

భూత్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి–44పై ప్రతిరోజూ భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని



ఎస్పీ ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా ట్రాఫిక్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

**దర్యాప్తులో నాణ్యత ముఖ్యం**

పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన కేసుల్లో దర్యాప్తు నాణ్యతతో పాటు సాంకేతిక ఆధారాల సేకరణ, సాక్ష్యాల పరిరక్షణ, సాక్షుల వివరాల నమోదు వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

పోలీస్‌స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించి శాఖా నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, బాధితులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రాత్రి గస్తీ ముమ్మరం**

సమస్యాత్మక ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పెట్రోలింగ్, బీట్ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీని సమర్థవంతంగా నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సమష్టిగా పనిచేసి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు.

ఈ తనిఖీలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, భూత్పూర్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నాగన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

మొక్కలను నాటడమే కాక పెరిగేలా సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినట్లని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. అటవీ శాఖ, గద్వాల మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు పరిధిలోని వెంచర్ లోని 10 శాతం స్థలంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్పీతోపాటు అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడేందుకు భావితరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలన్నారు. అడవులు పెరగడం వలన ఉష్ణోగ్రతలు తగ్గిపోవడమే కాక వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో పంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, సర్వే ఏడి నూకరాజు, అటవీ శాఖ అధికారి పర్విజ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఎన్జిసి జిల్లా సమన్వయకర్త శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, ఎన్సిసి, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో జనసేన జెండా ఎగురావేస్తాం

### రబ్బరు చెప్పు జనసైనికులే తెలంగాణ రాజకీయాలను శాసిస్తారు

### జనసేన నేత వంగ లక్ష్మణ్ గౌడ్



**అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:**

–తెలంగాణ లో జనసేన జెండా ఎగురావేస్తాం అని జనసేన నేత, మాజీ రాష్ట్ర యువత అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ అన్నారు.మంగళవారం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ కు తెలంగాణలో ఏం పని కొందరు చేస్తున్న వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఖద్దరు చొక్కాలు వేసుకున్నవారే రాజకీయాలు చేయాలా? రబ్బరు చెప్పులు వేసుకున్న జనసైనికులే రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలను శాసిస్తారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ప్రతిష్టాత్మకంగా పోటీ చేసి సత్తా చాటుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు.ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ లో పార్లమెంట్ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, జనసైనికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాగ ఇచ్చేంతవరకు జర్నలిస్టుల పోరాటం ఆగదు

### – టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నేతలు ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి..

**అక్షర కలం/ సింగరేణి:**

జర్నలిస్టుల ఇండ్ల జాగా కోసం జైల్ భరో కైనా సిద్దంని, జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల పోరాటం మహత్తరమైందని టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఖదీర్, కే.శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్ లు అన్నారు. పాదయాత్రను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పాదయాత్రం పార్టీలు, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కాదని, సమస్యను పాలకుల దృష్టికి తీసుకరావటం, ప్రజాపాలకులపై ఒత్తిడి తేవటానికేనన్నారు. ఎన్నో ఏండ్లుగా ఇండ్ల స్థలాల సాధనకు కోసం పోరాటాలు చేస్తున్నాము. ఇక ఈ పోరాటం ఇండ్ల స్థలాలు సాధించేవరకు విశ్రమించదన్నారు. పాదయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. ఇల్లందు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సంఘీబావం ప్రకటించి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, షేక్ జానీ పాషా, టీబీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుకొండ రవికిరణ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు టిఎస్ చక్రవర్తి, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ నలుబోలు మధుశ్రీ, మారెడ్డి నాగేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు , ఎన్.డి కర్ణ, దగ్గుపాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, కారేపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తేళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, పగడాల నాగేశ్వపావు, టీడబ్ల్యూజేఎఫ్ మండల నాయకులు బోడ అశోక్, భాగం నాగేశ్వరరావు, గుడెల్లి శ్రీనివాసరావు, తోగల సతీష్, దమ్మాలపాటి కృష్ణ, నాయకులు గణేష్, శరత్,యూసుఫ్, అర్షత్, రవికుమార్, ఇంటి ప్రసాద్, తిరుపతిరావు,పవన్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**



గద్వాల: గద్వాల మండలం అనంతపురం గ్రామ శివారులో అశోక్ (45) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గుంటూరు జిల్లాకు చెందిన అశోక్ గత కొన్నేళ్లుగా అనంతపురంలో నివాసం ఉంటూ కొత్తగా నిర్మించే ఇళ్లకు అరలు నిర్మిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అశోక్ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు గద్వాల రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి ఒంటిపై గాయాలు ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. అయితే మృతికి గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాల్వాయి ఓట్లను తిరిగి పాల్వాయి పంచాయతీ పరిధిలోకి చేర్చాలి



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మల్దకల్: పాల్వాయి గ్రామానికి చెందిన 140 ఓట్లను తిరిగి పాల్వాయి గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకురావాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీరాణికి వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆర్. ఎల్లప్ప ఆధ్వర్యంలో గ్రామస్తులు తహసీల్దార్‌ను కలిసి తమ సమస్యను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాల్వాయి గ్రామానికి చెందిన 140 ఓట్లను పావనం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్ 191కు బదిలీ చేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాల్వాయి నుంచి పావనం పల్లికి సుమారు 5 కిలోమీటర్ల దూరం ఉండటంతో ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వృద్ధులు, మహిళలు, ఇతర గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఓట్లు ఇతర పంచాయతీ పరిధిలోకి మారడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలోనూ పలు సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎంపీటీసీ ఎన్నికల నాటికైనా 140 ఓట్లను తిరిగి పాల్వాయి గ్రామంలోని బూత్ నంబర్లు 180, 189, 190 పరిధిలోకి మార్చాలని రెవెన్యూ అధికారులను కోరారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు ద్వాదశనామాలు వితరణ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మల్దకల్: ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి బిజ్వారం గ్రామానికి చెందిన డాక్టర్ ఆగ్యపోగు అశోక్, డాక్టర్ ప్రియాంక దంపతులు రూ.1.54 లక్షల విలువైన మూడు బంగారు ద్వాదశనామాలను వితరణగా అందజేశారు.మంగళవారం ఆలయంలో వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దాతలు బంగారు ద్వాదశనామాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని బంగారు ద్వాదశనామాలతో అలంకరించారు.ఈ సందర్భంగా స్వామివారి అలంకారంలో బంగారు ద్వాదశనామాలను ప్రతిరోజూ ఉంచాలని భక్తులు కోరారు. దీంతో ప్రతినిత్యం స్వామివారి అలంకారంలో ఉంచాలని అర్చకులను చైర్మన్ ఆదేశించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు దాతలు డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రియాంక దంపతులను సన్మానించి స్వామివారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్ గా రాంబాబు

**అక్షర కలం, అందోలు:**



బోయిగూడ ముదిరాజ్ భవన్ లో ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆకుల రాంబాబు ముదిరాజ్ ను సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నియమించారు. ముదిరాజ్ జర్నలిస్టులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ముదిరాజ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్ట్ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాళ్లకత్వ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### –గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం శుభ పరిణామం

### –రాళ్లకత్వ గ్రామం కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ

**అక్షర కలం, అందోలు:**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు రాళ్లకత్వ గ్రామంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య పరీక్షలు, అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఏఐజీ, గ్రాన్‌విల్స్ సంస్థల ప్రజ్ఞా మేడం సహకారంతో యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, రక్తపోటు, రక్తంలో చక్కెర తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించడంతో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో శిబిరానికి



హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్య సిబ్బంది మహిళలకు వివరించారు. మహిళలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఆది గీతా రామకృష్ణ మాట్లాడుతూ రాళ్లకత్వ గ్రామంలో మహిళల కోసం ఇంత పెద్ద ఎత్తున ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా గ్రామ మహిళలకు ఎంతో ప్రయోజనం కలిగిందని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శిబిరాన్ని నిర్వహించిన యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్, అలాగే సహకరించిన ఏఐజీ, గ్రాన్‌విల్స్ సంస్థల ప్రతినిధులకు గ్రామ మహిళల తరఫున ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**

ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం, క్రమశిక్షణతో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణ ఎస్ఐ, పిసి ఉచిత శిక్షణ కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, ఎఆర్ఎస్ఐ సంపత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు శాఖలో ఎస్ఐ, పిసి పోస్టుల కొరకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉత్తమ శిక్షకుల ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థులు ఏకాగ్రతతో నేర్చుకొని సిలబస్ పూర్తి చేయాలని, అవసరమైన మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు పూర్తి నైపుణ్యత కలిగి ఉండాలని, ఈ క్రమంలో జరిగే ప్రిలిమ్స్ పరీక్షలలో 10 వేల మంది ఎంపిక అయితే 2 వేల లోపు ఉండాలని, మెయిన్స్ లో 2 వేలకు 1 వేయి లోపు ఉండాలని, ఆ దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టులో పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై నైపుణ్యత పెంపొందించుకోవాలని తెలిపారు. ఉచిత శిక్షణ, ఉచిత పోటీ పరీక్షలకు తప్పనిసరిగా హాజరై వ్యక్తిగతంగా సామర్థ్యాన్ని తెలుసుకోవాలని, సబ్జెక్టులోని ప్రతి అంశంపై పట్టు సాధించాలని, ప్రతి విషయాన్ని నోట్ చేసుకోవాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పరీక్షలకు ప్రతి రోజును కౌంట్ డౌన్ చేసుకోవాలని, సెలవుతో సంబంధం లేకుండా శిక్షణకు హాజరై నైపుణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. దినసరి అలవాట్లను మార్చుకోవాలని, శిక్షణపై ఏకాగ్రత పెంచుకోవాలని, ప్రతిరోజు నేర్చుకోవాలని తెలిపారు. లక్ష్యాన్ని సాధించేందుకు సంకల్పంతో ముందడుగు వేయాలని, ప్రతి పనిలో నైపుణ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఉన్నత స్థానాలను సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

# నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఈనెల 30న నీట్ పీజీ పరీక్ష.. కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి.. కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్,ఆగస్టు25 ( అక్షర కలం ):

ఈనెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పీజీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ లో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 1505 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని, వైద్య బృందాన్ని తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాలను ముందుగానే సందర్శించి అక్కడి పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వావిలాల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్..



జమ్మికుంట,ఆగస్టు25 ( అక్షర కలం ) :

జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల పిహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పేదలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.ఆసుపత్రి నిర్వహణపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నామని,పేదలకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీనిపై జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల సర్పంచ్ అర్జున్,మండల అధ్యక్షుడు పరశు రామారావు,పొనగంటి మల్లయ్య,సారంగపాణి, సజ్జు జమ్మికుంట నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం .. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




జగిత్యాల/గొల్లపల్లి ఆగస్టు 25 (అక్షర కలం)

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గొల్లపల్లి మండలంలో 34 రేషన్ షాపుల పరిధిలో సుమారు 17 వేల రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ లో ఘనంగా వన మహోత్సవం



ఇల్లందకుంట,ఆగస్టు25 ( అక్షర కలం ):

ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్‌లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ ఐలయ్య మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షణలో పలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సువర్ణ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రాయికల్ లో 10 అంగన్వాడీ పోస్టులకు 175 దరఖాస్తులు

### ---ఈ నెల 27 నుండి జగిత్యాలలో సర్టిఫికెట్ల పరిశీలన: సీడీపీవో జయప్రద



రాయికల్ ఆగస్టు 25(అక్షర కలం):

జగిత్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. మొత్తం 22 ఖాళీలకు గాను రాయికల్ మండలంలో 10 ఖాళీలు (7 రూరల్, 3 రాయికల్ మున్సిపాలిటీ) ఉన్నాయి. ఈ మేరకు రాయికల్ మండలంలోని 10 ఖాళీలకు 175 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినట్లు సీడీపీవో జయప్రద తెలిపారు. ఈ నోటిఫికేషన్ వివరాలను సూపర్‌వైజర్లు అనూహ్య, పద్మావతి, రాధలు సంబంధిత మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో ప్రదర్శిస్తారని, సర్పంచుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శులకు నోటిఫికేషన్ కాపీని అందజేసి ముఖ్య తేదీలను స్పష్టంగా తెలియజేస్తారని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 05, 2026 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఐసీడీఎస్ జగిత్యాల ఆఫీస్‌కు వచ్చి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. వెరిఫికేషన్‌కు వచ్చేటప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని సర్టిఫికెట్లకు ఒక ఒరిజినల్ సెట్, ఒక జిరాక్స్ సెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం, స్టాంప్ వేయించుకుని తీసుకురావాలని ఆమె తెలిపారు.

## కోర్కల్ లో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సమావేశం



వీణవంక, ఆగస్టు 25 ( అక్షర కలం ):

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక చైతన్యం తెచ్చేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో మంగళవారం స్థానిక ప్రజలతో కమ్యూనిటీ అవగాహన సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ మోసాలు ఎక్కువవుతున్నాయని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మెసేజ్ లలోని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ?రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలను ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించినా వెంటనే డయల్ 112 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ? అధికారులు సైకిలింగ్ చేస్తూ గ్రామానికి చేరుకుని యువతకు ఫిట్‌నెస్‌తో పాటు సామాజిక బాధ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల కోసం అన్నదాత అష్టకష్టాలు.....

### - ఆన్లైన్ పేరుతో చదువుకోని రైతులకు మరిన్ని తిప్పలు....

### - రైతు పొలంలో ఉండాలా కేంద్రాల చుట్టూ తిరగాలా....

### - దుకాణదారులకు ఆన్లైన్ సౌకర్యం రైతులకు మాత్రం ఎందుకీ ఇబ్బందులు....

### - సకాలంలో ఎరువు అందకపోతే పంట నష్టమేనని అన్నదాతల ఆందోళన....

### - సాంకేతికత సౌకర్యం కావాలి రైతుకు భారంగా మారకూడదని విజ్ఞప్తి....

కొల్చారం,ఆగస్టు 25(అక్షర కలం)

ఎరువుల కోసం రైతులు పడుతున్న కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటకు అవసరమైన సమయంలో ఎరువు అందాల్సి ఉండగా ఆన్లైన్ నమోదు విధానం తమకు అదనపు భారంగా మారిందని చెబుతున్నారు ముఖ్యంగా చదువుకోని రైతులు స్మార్ట్ఫోన్ వినియోగంపై అవగాహన లేని వృద్ధ రైతులు సాంకేతిక పరిజ్ఞానం తెలియని చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. ఎరువు కావాలంటే ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి నమోదు ప్రక్రియ తెలియకపోతే ఇతరుల సహాయం తీసుకోవాలి సర్వర్ సమస్యలు ఎదురైతే మళ్లీ ప్రయత్నించాలి నెట్వర్క్ లేకపోతే మరికొంత సమయం వేచి చూడాలి ఇలా ఎరువుల కోసం ప్రతి దశలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు పంటకు ఎరువు వేయాల్సిన సమయంలో పొలంలో ఉండాల్సిన రైతు ఆన్లైన్ నమోదు కోసం కేంద్రాల చుట్టూ తిరగాల్సి రావడం బాధాకరమని అంటున్నారు చదువుకున్నవారే కొన్ని సందర్భాల్లో ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నప్పుడు చదువుకోని రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. రైతు చేతిలో స్మార్ట్ఫోన్ లేకపోయినా అతనికి ఎరువు అవసరం ఉంటుందని రైతుకు ఆన్లైన్ ప్రక్రియ తెలియకపోయినా అతను అన్నదాతేనని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నారు. ఇదే సమయంలో ఎరువుల దుకాణాల వద్ద ఆన్లైన్ ప్రక్రియ ఎలా జరుగుతోందన్న ప్రశ్నలు కూడా రైతుల నుంచి వినిపిస్తున్నాయి. ఎరువుల దుకాణ యజమానులు ఆన్లైన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారని వారికి మాత్రం వరుసగా ఎరువుల లోడ్లు చేరుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఎరువుల సరఫరా పంపిణీ ఆన్లైన్ నమోదు విధానం మొత్తం ప్రక్రియపై పారదర్శకత ఉండాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సాంకేతికతను రైతుకు సౌకర్యంగా అందించాల్సిన సమయంలో అదే విధానం రైతుకు అడ్డంకిగా మారకూడదని అన్నదాతలు అంటున్నారు. ఎరువు పొందేందుకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి అయితే చదువుకోని రైతుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రైతు స్వయంగా ఆన్లైన్ ప్రక్రియ చేయలేని పరిస్థితుల్లో అధికారుల పర్యవేక్షణలో ప్రత్యామ్నాయ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎరువు సకాలంలో అందకపోతే పంటపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు ఎరువులు పురుగుమందులు కూలీల ఖర్చులతో సాగు భారంగా మారిందని ఇప్పుడు అవసరమైన ఎరువును పొందేందుకు కూడా అదనపు ప్రక్రియలు ఎదుర్కోవాల్సి రావడం ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు. గతంలో ఎరువుల కోసం ఇలాంటి ఆన్లైన్ ఇబ్బందులు తాము ఎదుర్కోలేదని పలువురు రైతులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న విధానంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు. కార్యాలయాల్లో ఉన్న లెక్కలతో కాకుండా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎరువుల లభ్యత సరఫరా పంపిణీ విధానం ఆన్లైన్ నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల పై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.







రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సరళమైన విధానాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దుకాణాలకు చేరుతున్న ఎరువుల నిల్వలు రైతులకు అందుతున్న విధానం ఆన్లైన్ నమోదులో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా పరిశీలన చేయాలని కోరుతున్నారు. రైతు పంట పండించడమే ప్రధాన బాధ్యతగా ఉండాలని ఎరువు కోసం సాంకేతిక ప్రక్రియల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని అన్నదాతలు అంటున్నారు. రైతు పొలంలో ఉండాల్సిన సమయంలో ఎరువు కోసం కార్యాలయాలు కేంద్రాల చుట్టూ తిరిగే పరిస్థితికి ముగింపు పలకాలని కోరుతున్నారు. ఎరువు కోసం రైతు పడుతున్న ప్రతి ఇబ్బందిని ప్రభుత్వం గమనించి పంట అవసరానికి అనుగుణంగా ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా వనమహోత్సవం

వీణవంక, ఆగస్టు 25 ( అక్షర కలం ):



వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు "పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు" అంటూ నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి సుధాకర్, ప్రత్యేక అధికారి, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, కుమార్, కళ్యాణి బిక్షపతి, సమీళ్ల, ఓరెమ్ అనూష అవినాష్, పస్తశీ కుమార్, దాసారపు కొమురయ్య,మోటం రాజు,ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది, అధికారులు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, జి పి సిబ్బంది తోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

అక్షర కలం
తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ - మంచిర్యాల

# తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్‌లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, జీవనోపాధి కల్పించేందుకు స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, హస్తకళలు, వారసత్వ సంపదను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తూ బ్రాండ్ తెలంగాణను బలోపేతం చేయాలని తెలిపారు. పర్యావరణహిత పర్యాటకం లక్ష్యంగా ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో పర్యాటక ప్రాంతాల వర్గీకరణ చేసి ఆధ్యాత్మిక, వారసత్వ, పరిసరాల, ఇకో, హస్తకళల పర్యాటకంగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీట్ పిజి- 2026 పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షకు సంబంధించి 14 జిల్లాలలో 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 17 వేల 627 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్షను పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 12 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్, సుమారు 3 వేల మంది ఎన్ బి ఈ ఎం ఎస్



అప్రైజర్లు, సోషల్ మీడియా మానిటరింగ్, 600 మంది ఫ్లయింగ్ స్క్వాడ్లు, 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాల భద్రతకు ఆర్ఎస్ఎ ఎన్‌క్రిప్షన్ విధానాన్ని వినియోగిస్తున్నామని, పరీక్షకు 60 నిమిషాల ముందు విపిఎన్ ద్వారా ప్రశ్నపత్రాన్ని అప్‌లోడ్ చేసి, పరీక్షకు 30 నిమిషాల ముందు పాస్‌వర్డ్ విడుదల చేయడంతో పాటు, అభ్యర్థి లాగిన్ అయిన తర్వాత మాత్రమే ప్రశ్నపత్రాన్ని డీక్రిప్ట్ చేసే విధానం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పరిశీలన చర్యలు చేపట్టి ఎఐ గ్లాసెస్, బ్లూటూత్ ఇయర్‌పీస్‌లు, స్పై కెమెరాలు, ఇతర డిజిటల్ పరికరాలను అనుమతించరాదని, అవసరమైన చోట స్థానిక పోలీసుల సహకారంతో ప్రవేశ నియంత్రణ చేపట్టాలని, పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వానాకాలం, ఖరీఫ్ సీజన్‌లో లోటు వర్షపాతం దృష్ట్యా సాగు విస్తీర్ణం, నీటి లభ్యత, రిజర్వాయర్ల నీటిమట్టాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ మండలాల వారీగా వ్యవసాయ పరిస్థితులను అంచనా వేయాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా సూచనలు ఇస్తూ, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణను చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ, కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రాంతానుకూలంగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా క్రీడా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని కాపాడటం వల్ల సమతుల్య వాతావరణం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి, ఆగస్టు 25 అక్షర కలం:**

మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చునని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం వల్ల భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. చెట్లతో మనకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, ఆశ్రయం లభిస్తాయని, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాల్గొన్నారు.

## నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి, ఆగస్టు 25 అక్షర కలం:**

నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండల కేంద్రంలోని కేఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ, ఇందిరమ్మ ఇండ్లు పిడి బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పారదర్శకమైన కేటాయింపు కొరకు అర్హులైన లబ్ధిదారులకు లక్కీ డ్రా నిర్వహించి, ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లక్కీ డ్రా పద్ధతిన పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మహా ప్రస్థానం దుర్వినియోగం పై విచారణ చేపట్టాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన మహాప్రస్థానం దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యదర్శి టికే శ్రీదేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మంచిర్యాల మహా ప్రస్థానం కేంద్ర, మున్సిపల్ నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మహా ప్రస్థానం పేరిట ఒక్క సొసైటీ ఏర్పాటు చేసి, వివిధ సంఘాలు, దాతల నుండి విరాళాలు సేకరించి, మహా ప్రస్థానం నడపడం జరుగుతుందని ఆరోపించారు. అదేవిధంగా మహా ప్రస్థానం ప్రభుత్వానిది అయినప్పటికీ దానిలో అధికార పార్టీకి చెందిన వారిని ఉద్యోగులుగా నియమించి, వారికి అందిస్తున్న వేతనాలపై సైతం తగిన విచారణ జరిపించాలని కోరారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కారాదు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**

డ్రగ్స్, ఆల్కహాల్ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల కాలేయానికి సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు ముఖ్యంగా యువకులు ఆల్కహాల్ కు, మత్తు పదార్థాలకు బానిసలు కారాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మానసిక ఆరోగ్యం, పాలియేటివ్ కేర్, డ్రగ్ అడిక్షన్ సెంటర్ లో అందిస్తున్న వైద్య సేవలపై ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ తో కలిసి సందర్శించి, అందిస్తున్న వైద్య సేవలపై పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటర్ లో 13 మందికి వైద్యం, కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ డ్రగ్ అడిక్షన్ సెంటర్ లో మానసిక ఆరోగ్య



నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ రామ్ నాయక్ అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మానసిక ఒత్తిడిలో ఉన్నవారు మానసిక నిపుణుల ఉచిత కౌన్సిలింగ్ కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 14416 లేదా టెలి-మానస్ కార్యక్రమం ద్వారా తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా మానసిక సమస్యలు ఉన్నవారికి మందులతో పాటు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. జిల్లాలోని విద్యార్థులు, యువత, ప్రజలు తగు సూచనలు పాటిస్తూ, మాదకద్రవ్యాలకు, ఆల్కహాల్ కు బానిస కావద్దని, మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే పాడు చేయవు, అవి వారి సామర్థ్యాన్ని నశింపచేస్తాయని, సంబంధాలకు భంగం కలిగిస్తాయని, భవిష్యత్తును నిర్వీర్యం చేస్తాయని వివరించారు. మాదకద్రవ్యాలను వద్దు అని చెప్పడం అనేది ఆరోగ్య, మానసిక, శారీరక శ్రేయస్సుకు ప్రాధాన్యతనివ్వడమేనని తెలిపారు. తమలో మార్పులు తెచ్చుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల మత్తులో ఉండడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయ వ్యాధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, బానిసలుగా మారే అవకాశం ఉందని, యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, పుట్టా సత్తయ్య, నామ్‌దేవ్ పాల్గొన్నారు.

## ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**



జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి చంద్రయ్య ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా ఆన్‌లైన్ లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెప్టెంబర్ 3వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్, బిసి విద్యార్థులు 100 రూపాయలు, ఎస్సి, ఎస్టి, దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25:**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ శ్రీధర్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో భూసేకరణ, పునరావాసం-- పునరావాస పునరుద్ధరణ, అటవీ అనుమతులు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి జిల్లాల వారీగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. అర్హత కలిగిన భూ నిర్వాసితులకు, భూ యజమానులకు పరిహారం చెల్లింపుల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని, ఇంజనీర్ లు సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతంగా పని చేయాలని తెలిపారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పరిహారం చెల్లింపుల కోసం సుమారు 6 వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయనున్నందున, అర్హత కలిగిన కేసులను గుర్తించి, అవసరమైన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి ప్రతి కేసుకు టోకెన్ నంబర్ జనరేట్ చేసి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. భూసేకరణ పరిహారం చెల్లింపులు, అర్హత నిర్ధారణ, ఇతర సాంకేతిక, పరిపాలనా సమస్యలు ఎదురైన పక్షంలో సంబంధిత అధికారులు ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని, పిడి ఖాతాలో ఉన్న నిధులను వెంటనే భూ యజమానులకు చెల్లింపులు చేయాలని తెలిపారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించి అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా భూసేకరణ పురోగతి, పరిహారం చెల్లింపులు, ఆర్ అండ్ ఆర్ చర్యలు, అటవీ భూములకు సంబంధించిన అనుమతులు, పెండింగ్ సమస్యపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం, అటవీ శాఖ సంబంధిత అనుమతుల పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, భూ సేకరణ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955